సమ్మె విజయవంతం చేయాలని గోడపత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ



పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని జీతాలతో బతుకులు వెళ్లదీస్తున్నారని వారికి పని భద్రత జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16 న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జేపీఎన్‌రోడ్డులోని ఆకారపు పెట్రోల్ పంపు గుమస్తా కార్మికులతో కలిసి సమ్మె కరపత్రాలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ పంపులలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక వెట్టి చేస్తున్న పరిస్థితి ఉందని, పని భద్రత ఈఎస్ఐ ,పీఎఫ్, కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈసం నారాయణకు ఘన సత్కారం

నవతెలంగాణ-సుబేదారి



కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగం నూతన బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్(బి ఓ ఎస్) నియమితులైన ఆచార్య ఈసం నారాయణ శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగాన్ని శనివారం సందర్శించిన సందర్భంగా కళాశాల జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ వినీత, డాక్టర్ అచ్చయ్య డాక్టర్ బిక్షపతి , డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ఎస్‌కు డాక్టర్ సుగుణాకర్‌రాజు రాజీనామా

- కాంగ్రెస్‌లో చేరిక ఎంపి టికెట్‌కు దరఖాస్తు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



బిఆర్ఎస్‌లో క్రియా శీలక నేతగావున్న డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు ఆ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీషబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు కూడా పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో డాక్టర్ల జెఎసిలో కీలకంగా వ్యవహరించిన డాక్టర్ సుగుణాకర్‌రాజు బిఆర్ఎస్ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. డాక్టర్ సుగుణాకర్‌రాజు జనగామ ఏరియా ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. జనగామ జిల్లా ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సుగుణాకర్‌రాజు బిఆర్ఎస్‌లో పనిచేసినప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నుండిబిఆర్ఎస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసి విఫలమయ్యారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన నేపథ్యంలో డాక్టర్ సుగుణాకర్‌రాజు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం డాక్టర్ సుగుణాకర్‌రాజు దరఖాస్తు చేసుకున్నారు. శనివారం దరఖాస్తులకు తుది గడువు కావడంతో ఆయన షబ్బీర్ అలీతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావును కూడా కలిశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ కూడా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు డాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ టికెట్‌నాశిస్తుండడం గమనార్హం. మళ్లీ డాక్టర్ తాటికొండ రాజయ్య సైతం కాంగ్రెస్‌లో చేరే అవకాశాలుండడంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికే చెందిన ముగ్గురు డాక్టర్లు ఎంపి టికెట్‌కు క్యూ కట్టడం చర్చనీయాంశంగా మారింది.

స్మార్ట్ సిటీ సీఐటీఐఐఎస్ 2.0 ఛాలెంజ్‌కు బల్దియా ఎంపిక

నవతెలంగాణ-వరంగల్

స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సిటీ ఇన్వెస్ట్మెంట్ టు ఇన్నోవేటివ్ అండ్ సస్టైన్2.0 ఛాలెంజ్ కు బల్దియా ఎంపికైందని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటికే వివిధ ఎంపిక చేసిన నగరంలో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబందించి డాక్యుమెంట్స్ సమర్పించిన నేపథ్యం లో తొలి దశలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 84 నగరాలు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన డాక్యు మెంట్స్ సమర్పించిన నేపధ్యం లో కొన్ని నగరాలను ఎంపిక చేయగా, అందులో మన నగరానికి చోటు దక్కిందన్నారు. ఈనెల 8న న్యూ ఢిల్లీ లో జ్యూరీ సభ్యుల సమక్షం లో జరుగనున్న ఆయా నగరాల ప్రజంటేషన్ ను పరిగణలోకి తీసుకుని అంతిమంగా 18 నగరాలను ఎంపిక చేస్తారని, రెండు సెషన్స్ లో జరుగనున్న ఎంపిక ప్రక్రియలో జీడబ్ల్యూఎంసీ నుండి కమీషనర్ హాజరై జ్యూరి ముందు స్మార్ట్ సిటీ లో వరంగల్ నగరం లో చేప ట్టిన అభివృద్ధి పనుల గురించి 13 నిమిషాలలో వివరించడం, రెండవ సెషన్ లో 15 నిమిషాలలో వ్యవధిలో స్లైడ్‌లను ప్రదర్శిస్తూ వివరించడం జరుగుతుందని, జ్యూరీ సభ్యుల అంతిమ నిర్ణయం మేరకు తుది ఎంపికలు జరిగే క్రమంలో ఎంపికయ్యే 18 నగరాలకు వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.135 కోట్లు అందజేయనున్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ అంద జేసిన లేఖ లో తెలి యజేసిందని, నగరానికి గుర్తింపు దక్కడం హర్ష ణీయ మని నగర మేయర్ గుండు సుధా రాణి అన్నారు.

దేశవ్యాప్తంగా 84 స్మార్ట్ సిటీ నగరాల్లో నగరానికి చోటు దక్కడం శుభ సూచక మని ఇప్పటికే గ్రేటర్ వరంగల్ కు దేశం లోని ఫాస్ట్ మూవింగ్ సిటీస్‌లో చోటు దక్కిందని, భవిష్య త్తులో మిగిలిన పథకాలలో అత్యుత్తమ ప్రదర్శ నలు చేస్తామని, జాతీయ స్థాయిలో గ్రేటర్ వరంగల్ ను ముందంజలో ఉండే విధంగా ప్రత్యేక దష్టి సారిస్తాము. నగరాన్ని ఆకర్షణీయంగా తీర్చి దిద్దేందుకు ఇదొక మైలురాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిపుణులు, అధికారుల సలహాలు తీసుకుని ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి శాయశక్తులా కషి చేస్తామని అన్నారు.

బెల్టుషాపులపై టాస్క్ ఫోర్స్ దాడులు

నవతెలంగాణ-గీసుకొండ



మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై టాస్కోర్స్ సిబ్బంది దాడులు నిర్వహిం చారు. మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పాకనాటి స్వప్న కు సంబంధించిన గొలుసుకట్టు మద్యంషాపుపై విశ్వసనీయ సమాచారం ప్రకారం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి దాదాపు 12,360 రూపాయల విలువ గల మద్యం బాటిళ్లు పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎస్సై శ్వేత, టాక్స్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబూలాల్,ఎస్ఐ నర్సింహారావు టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అర్హులకు అందించేందుకు కృషి

- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ





నవతెలంగాణ-హన్మకొండ

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పేదవారికి అర్హులకు అందించేందుకు కషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ బస్టాండ్ ఆవరణలో హనుమకొండ నుండి బెంగళూరుకు నడిచే నాలుగు ఏసీ స్లీపర్ (లహరి) బస్సులను శనివారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం మంత్రి ముఖ్యఅతిథిగా హాజ రై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. వరంగల్ నుండి హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్య చికిత్సలు తీసుకునేందుకు వెళ్లి రావడానికి నిరుపేద మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో మహిళలకు ఆర్టీసీ దోహదపడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారానే కారుణ్య నియామకాలు వచ్చాయన్నారు. ఉద్యోగ భద్రత రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందిన కండక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేసిమంచి పేరును తెచ్చు కోవాలని, ఆర్టీసీకి మంచి పేరుని తీసుకురావాలన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉద్యోగ నియామకాలకు చేపట్టడం జరిగిందన్నారు. ఎల్బీ స్టేడియంలో 7వేల మంది స్టాఫ్ నర్స్‌ల నియామకం జరిగిందన్నారు. ఇంద్రవెల్లి సభలో రానున్న 15రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఆర్టీసీలో ఉద్యోగాలు పొందిన వారికి మంత్రి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నాలుగు ఎసిస్లీపర్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఈ ఏసీ స్లీపర్ బస్సులు బెంగళూరుకు నడుస్తాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని అన్నారు. జాబ్ మేళా ద్వారా వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రూ.20కోట్ల వ్యయంతో హనుమకొండ బస్టాండ్ మోడల్ బస్టాండ్‌గా రూపుదిద్దుకు నేందుకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్టీసీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి మంచి జరు గుతుందన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల కళ్ళల్లో ఆనందం కలుగుతుందన్నారు. హైదరాబాద్ వెళ్లి చికిత్స తీసుకొని వస్తున్నారంటే చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు తొలిసారిగా నాలుగు ఏసి స్లీపర్ క్లాస్ బస్సులు వచ్చాయని తెలిపారు. ఈ నాలుగు బస్సులు బెంగళూరుకు నడుస్తాయన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. ఈ పథకంతోఆర్టీసీకి మంచి గుర్తింపు దక్కుతుందన్నారు. ఇందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీకి మంచి గుర్తింపు వచ్చేలా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోటి 20 లక్షల మంది మహిళలు ప్రయాణించారన్నారు. ఆర్టీసీలో పనిచేసిన వారి కుటుంబాలకు చెందిన 70 మందికి కారుణ్య నియామకాల ద్వారా కండక్టర్లుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆర్టీసీలో కారుణ్య నియామకాల ద్వారా కండక్టర్లుగా ఉద్యోగం పొందిన వారికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, భాను కిరణ్, ఆర్ ఎం శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు 'తాటికొండ' బై బై..

- కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



బిఆర్ఎస్ పార్టీకి మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. గత ఆరు నెలలుగా తీవ్ర మనోవేదనను అనుభవించినట్లు ఆయన మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరానని చెప్పారు. డిప్యూటీ సిఎం పదవి నుండి బర్తరఫ్ చేసినా పార్టీకి విధేయుడిగానే వున్నానని, ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోయినా, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పనిచేశానన్నారు. గత ఆరు నెలలుగా పార్టీలో తీవ్ర మనోవేదనను అనుభవించానని స్పష్టం చేశారు. ఓడిపోయిన అనంతరం కూడా బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని వ్యాఖ్యలు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎలా పడిపోతుంది ? అంటే ప్రభుత్వాన్ని పడగొట్టడమంటే అప్రజాస్వామికంగా పడగొడతారనేది అర్థమవుతుందన్నారు. వాస్తవంగా అభిప్రాయాలు చెప్పడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని

ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తీవ్ర అవమానాలను ఎదుర్కొన్నానని చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వకుండా పార్లమెంటు టికెట్ ఇస్తామని చెప్పారని, పార్టీలో నాకు సరైన గుర్తింపు లేకుండాపోయిందన్నారు. మనోవేదనతోనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతారా ? అని అడిగిన ప్రశ్నకు నా అనుచరులతో సమావేశమ య్యాక నిర్ణయించుకుంటా నని, కాంగ్రెస్ పార్టీలో కూడా అందరూ నా సమకాలికులే వున్నారన్నారు.

కాంగ్రెస్‌లో చేరే అవకాశం..?

మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఈనెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరే అవకాశం వుందని తెలుస్తుంది. ఇటీవల 'తాటికొండ' జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో ఎమ్మార్పీఎస్ తొలిదశలో ఆ సంస్థలో చురుగ్గా పనిచేసిన డాక్టర్ టి.రాజయ్య అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి రెండుసార్లు ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 'తాటికొండ' కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి తిరిగి ఉపఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నాటి నుండి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన 'తాటికొండ'కు తాజా శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద బోర్లపడి బహిరంగంగానే ఏడ్చిన విషయం తెలిసిందే. ఇదే నియోజకవర్గంలో తనకు పార్టీలోనే ప్రత్యర్థిగా వున్న కడియం శ్రీహరికి పార్టీ టికెట్ ఇవ్వడం, ఆయన ఎమ్మెల్యేగా గెలవడంతో తనకు రాజకీయ భవితవ్యం వుండదని 'తాటికొండ' భావించారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇదే అదునుగా కాంగ్రెస్‌లో చేరడానికి రంగంసిద్ధం చేసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ కీలకనేతల హామీతోనే బిఆర్ఎస్‌కు 'తాటికొండ' రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతుంది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగాపురం ఇందిరా ఇటీవలి ఎన్నికల్లో ఓడిపోయిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ హవాలోనూ సింగాపురం' ఓడిపోవడంతో బలమైన అభ్యర్థి అవసరమని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావించడం వల్లే 'తాటికొండ'కు స్వాగతం పలికినట్లు తెలుస్తుంది. ఏదేమైనా త్వరలోనే 'తాటికొండ' కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

టెక్స్ టైల్ పనుల్లో వేగం పెంచాలి : రేవూరి



నవతెలంగాణ-గీసుగొండ

టెక్స్టైల్ పార్క్‌లో జరుగుతున్న పనులు వేగవంతం చేసి త్వరగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సంగెం, గీసుకొండ మండల పరిధిలో ఏర్పాటు చేస్తున్న టెక్స్టైల్ పార్కులోని కిటెక్స్,గణేష్ కంపెనీలలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. జరుగుతున్న పనులలో పురోగతిపై పలు శాఖల అధికారులను,కంపెనీల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన మెగా టెక్స్టైల్ పార్క్‌పనులు మొదలై ఏడేళ్లుగా నత్తనడక నడుస్తున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు. ఎంఒయు అయిన కంపెనీల పనులు పూర్తి కాకపోవడం, గత పాలకుల పని తీరు టెక్స్టైల్ పార్కులో అద్దం పట్టినట్టుగా కనిపి స్తుందని ఆయన మండిపడ్డారు. కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులపై పనిఒత్తిడి భారం ఎక్కువగా ఉందని నా దృష్టికి తీసుకు వచ్చారని,పని భారం తగ్గించి యజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంవోయూ పూర్తి చేసుకున్న కంపెనీలు యూనిట్ల వారిగా తమ పనులు వేగవంతం చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల నిర్వాహకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మట్టిని అక్రమంగా తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి


నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు శివారు మాల్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయ స్వామి గుడిని ఆనుకొని ఉన్న గుట్ట మట్టిని నెల రోజులుగా అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలరోజుల నుండి హిటాచి టిప్పర్ బండ్ల ద్వారా కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని వరంగల్ తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం పర్యవేక్షణ చేసే అధికారులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. మట్టి తరలింపులో పెద్ద కుట్ర జరుగుతుందని పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక తహసీల్దార్ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకుండా,ప్రత్యక్షంగా మట్టిని తరలించిన టిప్పర్లను, హిటాచిలను సీజ్ చేయకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తి పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటనీ ఆయన ప్రశ్నించారు. ప్రకృతి ప్రసాదించిన గుట్టల తవ్వకం పై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు ప్రయ త్నం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సమా వేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవడంపై ప్రభుత్వ యాజమాన్య, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలతో జిల్లా జి ల్లా కలెక్టర్ సమావేశమై సమర్ధంగా నిర్వహణకు తగు సూచనలు సలహాలు చేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులను సబ్జెక్టులు వారీగా ప్రత్యేక తరగతుల ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్యను అందించినప్పుడే ఫలి తాలు సాధ్యపడతా యని చెప్పారు. 2022-23 సంవత్సరంలో పదవ తరగతిలో జిల్లా 92 శాతం ఉత్తీర్ణత సాధించగా సంవత్సరం 100 శాతం ఫలి తాలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో అర్బన్ మండలాలైన వరంగల్, ఖిల్లా వరంగల్, గీసుకొండ, నర్సంపేట తక్కువ ఉత్తీర్ణత సాధించాయని, ఆయా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధవహించి,విద్యార్థులతో మమేకమై ఉత్తమ విద్యాబోధన నిర్వహించాలని అన్నారు. అభ్యాసక పుస్తకం ప్రతి ఒక్క విద్యార్థి వద్ద ఉండా లని, ఏప సబ్జెక్టులో విద్యార్థిని విద్యార్థులు వెనుక బడి ఉన్నారో వాటిపై ప్రత్యేక దష్టి సారించాలని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థు ల్లో విద్యా నైపుణ్యాలు పెంపొందించాలని చెప్పా రు.విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ప్రత్యేక టెస్టులు కండక్ట్ చేయడం ద్వారా ఉత్తమ ఫలితా లకు సాధించవచ్చని చెప్పారు. ప్రత్యేక తరగతు లు నిర్వహించే విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహా రం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం వీర్ గాథా విజేత కీర్తి ప్రసన్నను ఘనంగా సన్మానించిన వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీకి తీసు కెళ్లిన కీర్తి ప్రసన్నను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకో వాలని వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీర్ గాథా విజేత కాసాని కీర్తి ప్రసన్న విద్యార్థినిని ఇంత చక్కగా గైడ్ చేసిన టీచర్ కే మాధవిలను అభినం దించారు.కోటి 37 లక్షల మంది విద్యార్థుల నుండి సూపర్ 100 విజేతగా నిలవడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచు కుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఆత్మవిశ్వా సంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, తగిన విధం గా ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. అనం తరం విద్యార్థుల మోడల్ పర్యావరణ జిల్లా పరిష త్ నిర్వహణ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్క రించారు. మేడారం జాతర పురస్కరించుకొని 33 జిల్లాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంపై ప్రతి పాఠశాలలో ఒక మోడల్ జిల్లా పరిషత్ కండక్ట్ నిర్వహించి విద్యార్థుల్లో పర్యావర ణం పై అవగాహన పెంపొందించి ప్రచారం మాధ్య మాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా మేడారం లో జంపన వాగు ప్రాంతంలో పారిశుద్ధ్యం, రవాణా ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించడం వల్ల పర్యావర ణానికి హాని కలిగించే అంశాలపై ప్రజలలో అవగా హన పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి,ఎంఈఓ లు సత్యనారాయణ, రంగయ్య, విజయ్ కుమార్, రత్నమాల, డిఎస్ఓ శ్రీనివాస్, ఏఎంఓ సారయ్య, కోఆర్డినేటర్ సుదీర్ బాబు, వీర్ గాథా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలా జీ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com

జర్నలిస్టుల ఆర్థిక చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాలేశ్వరం నరసయ్య తల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. శనివారం శాయంపేట మండల జర్నలిస్టులు బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నరసయ్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.11,500నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బాల్నే తిలక్ బాబు, సామల సూర్యప్రకాష్, ములుకుంట్ల వేణు, దుంపల మహేందర్ రెడ్డి, మంత్రి వెంకటేశ్వర్లు, రమేష్, కొత్తపల్లి నవీన్, బలిజ వేణు, చల్లా రాజిరెడ్డి, రాజేందర్, వంశీ, శ్రీధర్, రవీందర్, ప్రవీణ్, క్రాంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తమ్ముడిని గొంతుకోసి హత్యచేసిన అన్న



నవతెలంగాణ-నల్లబెల్లి

ఆస్తితగాదాల్లో సొంత తమ్ముడిని గొంతు కోసం అన్న హత్య చేసిన సంఘటన మండలంలోని నందిగామలో శనివారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే నందిగామకు చెందిన కుండే రవి, కుండే కుమార్‌లు సొంత అన్నదమ్ములు. వారి ఇంటిస్థలం విషయంలో ఇరు కుటుంబాలు చాలాసార్లు గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి అన్న రవి తమ్ముడు కుండే కుమార్ (30)ను మెడపై కత్తిపెట్టి గొంతు కోయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే కుమార్ మృతి చెందాడు. మృతుడి తండ్రి మొండయ్య, తల్లి ఐలక్క, హత్య చేసిన నిందితుడు రవి పరారీలో ఉన్నట్లు గ్రామస్తుల సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వేగం పుంజుకున్న అగ్రంపహడ్ పనులు

- పూర్తయిన జంగల్ కట్టింగ్ పనులు
- రూ.3.25 లక్షలతో రహదారుల మరమ్మతులు



నవతెలంగాణ-ఆత్మకూర్

మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరపనులు వేగం పుంజుకున్నాయి. భక్తులు పలు జిల్లాల నుండి పెద్దఎత్తున హాజరవుతారు. ఈసారి కోటికి పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని పలుశాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు కొనసాగిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ జాతరకు వచ్చే పలు రహదారులకు జంగిల్ కటింగ్ పూర్తి చేశారు. ముఖ్యంగా నాగయ్య పల్లి నుండి అక్కంపేటవరకు, ముస్త్యాల పల్లి నుండి అక్కంపేట వరకు , ముస్త్యాల పల్లి నుండి అగ్రంపాడు వరకు, అగ్రంపాడు నుండి జాతర వరకు కామారం నుండి వయా చౌళ్ళపల్లి మీదుగా జాతర వరకు, బగ్గోని పల్లి నుండి అగ్రంపాడు వరకు రోడ్లకు మరమ్మతులు రోడ్లకు ఇరువైపులా మొరంమట్టి లెవలింగ్ పనులు జరుగుతున్నాయి. అలాగే జాతరలో కమ్యూనిటీ హాల్ మిగిలిపోయిన పనులు, జాతర ప్రాంగణంలో క్యూ లైన్‌లో ఏర్పాటు సిమెంట్ లెవలింగ్ పనులు పూర్తి చేస్తున్నారు. 3.25 లక్షల వ్యయంతో ఈ మరమతు పనులు, చేపట్టారు.

ఈనెల 10లోపు పనులు పూర్తి చేస్తాం : లత పీఆర్ఏఈ

ఈనెల 10వ తేదీలోపు జాతరకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఏఈ లత తెలిపారు. ఇప్పటికే రోడ్లకు జంగల్ కటింగ్ పూర్తిచేసి రహదారులకు మరమ్మతుల తో పాటు రోడ్లకు ఇరువైపులా మొరం మట్టి చదునుచేసే పనులు చేపట్టామని అవి పూర్తి కావస్తున్నాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని లత తెలిపారు.

చలివాగు ప్రాజెక్టు మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలి

- పార్టీలకతీతంగా నిధులు కేటాయించాలి
- మండల పరిషత్ నిధులు ఖర్చుల డాటా కావాలి
- ఎంపీటీసీల ప్రశ్నల పరంపర
- వాడి వేడిగా మండల సభ





నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు పలు సమస్యలను లేవనెత్తడంతో వాడీ వేడిగా చర్చకొనసాగింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల సభ కొనసాగింది. చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తు పనులకు 10 కోట్ల 20 లక్షల నిధులను గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంజూరు చేసినప్పటికీ, ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని వెంటనే పనులు ప్రారంభించాలని ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ తెలిపారు. పరకాల నుండి మూలతాళ్ల మీదుగా కొప్పుల వరకు రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేశారని వెంటనే పనులను ప్రారంభించాలని తెలిపారు. గత నెల 30న సర్వసభ్య సమావేశం నిర్వహించి ఉంటే సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఉండేవారని, సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించే వారినితెలిపారు.

చలివాగు పనులకు 200 జెసిబి మిషన్ ఖరాబ్ కావడంతో పనులు నిలిచాయని, అతిత్వరలో ప్రారంభమవుతాయని ఏఈ అమత్ తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, పార్టీలకతీతంగా ప్రతి ఎంపీటీసీకి నిధులు కేటాయించాలని నాలుగేళ్ల పాలనలో తనకు రూ.1,50,000 నిధులు మాత్రమే కేటాయించి మిగిలిన ఎంపిటిసిలకు ఎక్కువ నిధులు కేటాయించారని పత్తిపాక ఎంపిటిసి గజ్జి ఐలయ్య సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి అందరికీ సమాన నిధులు కేటాయిస్తామని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. నేరేడుపల్లి, అప్పయ్యపల్లి గ్రామాలకు నేరేడుపల్లెలోనే రేషన్ షాపు ఉండడంతో జీపి నిధులతో 5 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో ప్రతినెల తరలించడంతో జీపి పై భారం పడుతుందని, అప్పయ్యపల్లెలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు. ఆర్డీవో దష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తహసిల్దార్ సుభాషిని తెలిపారు. నేరేడుపల్లి, తహరాపూర్ గ్రామాలకు రెండు మూడు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ నీరు పంపింగ్ చేస్తున్నారని, కాట్రపల్లికి భగీరథ వాటర్ రావడం లేదని పంచాయతీ కార్యదర్శులు తెలియజేయడంతో స్పందించిన ఎంపీడీవో మేడారం పనులలో మిషన్ భగీరథ సిబ్బంది పనులు చేస్తున్నారని, మేడారం జాతర పూర్తికాగానే అన్ని గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని తెలియజేశారు. మండల పరిధి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చలను లేవనెత్తారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ డబ్బులు చెల్లించలేదని ఎంపీపీపై సబ్ కాంట్రాక్టర్ ఆగ్రహం

ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కాంట్రాక్టు పనులు చేయించి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిని బాధితులు నిలదీశారు. బాధితుల కథనం ప్రకారం.... మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన మెతుకు అమరేందర్ రెడ్డి, అర్చన దంపతులు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తీసిన కాంట్రాక్టు పనులను భద్రాచలం జిల్లా పర్ణశాల వద్ద గుడి మండపం పనులను, మిషన్ కాకతీయ పనులలో భాగంగా పులిగుండాల చెరువు పనులు సబ్ కాంట్రాక్ట్ చేశారు. పనుల బిల్లులను ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి తీసుకొని బిల్లులు చెల్లించకపోవడంతో ఎన్నిసార్లు అడిగినా ఎంపీపీ పట్టించుకోలేదు. ఇదే విషయమై బాధితులు అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డిసెంబర్ 5న 5,30,000 కి చెక్కును ఎంపీపీ అందజేసినట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాలో డబ్బులు లేవని అడిగిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ తప్పించుకో తిరుగుతూ ఉన్నట్లు తెలిపారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఉన్నట్లు తెలుసుకొని పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోల పల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బాధితులు శనివారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. మండలసభలో పాల్గొన్న ఎంపిపీని శ్రీనివాస్ రెడ్డి బాధితుల డబ్బులు ఇవ్వడం లేదని మండిపడుతూ వాదోపవాదాలు చేస్తుండడంతో మండల సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాస రెడ్డి అడ్డుకొని వారిని సముదాయించి సభ నుండి బయటికి పంపించివేశారు. ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో మాట్లాడుతూ పనులుచేసి ఆరేళ్ళ గడుస్తున్న బిల్లులు తీసుకొని వాడుకొని తమకు చెల్లించడం లేదని మండిపడ్డారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎంపీపీ పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దీనిపై ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిని వివరణ కోరగా భద్రాచలం జిల్లా పర్ణశాలలో గుడి మండపం పనులు చేయగా వచ్చిన నిధులతో మిషన్ కాకతీయ లో చెరువు పనులు చేసిఅర్థాంతరంగా నిలిపివేయడంతో ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టిందన్నారు. అయినప్పటికీ 5,30 వేల చెక్కును గత ఏడాది డిసెంబర్ 5న ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంకుకు ఖాతాలో డబ్బులు ఉన్నాయన్నారు. కావాలని తనపై ఓర్వలేని కొందరు బురదజల్లే ప్రయత్నం చేయడానికి ప్రయత్నించారని ఆదిరెడ్డికి 4 లక్షల 4 వేలు మాత్రమే ఇవ్వాల్సి ఉందన్నారు. మండల సభ జరుగుతుండగా తనను లాక్కెళ్ళి ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తన పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

షైన్‌లో విజ్ఞాన కళా మహోత్సవ సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్, హనుమకొండ, కాజీపేట త్రినగరి లో షైనింగ్ విజ్ఞ కళా మహోత్సవ సంబరాలు నయీమ్ నగర్ బ్రాంచ్‌లో ఘనంగా జరిగాయి. విద్యార్థులలో దాగిఉన్న సజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి, మన సంస్కృతి సంప్రదాయాలపై పాఠశాలలో వివిధ ప్రదర్శనలతో విద్యార్థులు వారి నైపుణ్యతను వెలిబుచ్చారు. పిల్లలకు విద్యతోపాటు కనుమరుగవుతున్న మన ఆచార వ్యవహారాలు సంస్కృతిపై అవగాహనను పెంపొందింప చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ వీక్షించి పిల్లల మానసిక పురోగతికి దోహదం చేస్తాయని పిల్లలను ప్రశంసించారు. అదేవిధంగా డైరెక్టర్ రాజేంద్రకుమార్ పిల్లలలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి యుక్తులను వెలికి తీయడానికి సరైన వేదిక పాఠశాల అని కొనియాడారు. అలాగే డైరెక్టర్ రమ మేడం పిల్లల ప్రదర్శన అద్భుతంగా మన సంస్కృతిని తరతరాలకు వ్యాపింప చేసేలా ఉన్నాయని తెలిపారు. షైన్ నయీంనగర్ హెచ్ఎం కవితరాణి ఈ కార్యక్రమం పిల్లల్లో అన్నివిధాల గుణాత్మక విలువలను అందించేందుకు నిర్వహించామన్నారు. విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి ఆకట్టుకునే పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగేలా అద్భుత ప్రతిభ కనబరిచారు. చివరగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి


- వరంగల్ జిల్లా న్యాయమూర్తి ఎం.సాయికుమార్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము ను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.సాయికుమార్ ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం వాకింగ్ వల్ల క్యాన్సర్ మహమ్మారి ని జయించవచ్చు అని తెలిపారు. క్యాన్సర్ చికిత్స కొరకు ఆస్పత్రిలో అ త్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చును అని తెలిపారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, అసిస్టెంట్ కౌన్సిల్ ఆర్. రజిని, ప్రతిమ హాస్పిటల్ డైరెక్టర్ అవినాష్ తిప్పని, ఏజీఎం మోహన్, హాస్పిటల్ సిబ్బంది, వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనిం గ్ ద్వార విద్యార్థులకు "స్పోకెన్ ఇంగ్లీష్ పర్సనాలిటీ డెవలప్మెంట్" తరగతులు జనవరి 22నుంచి విజయవంతంగా జరుగుతున్నాయని విశ్వ విద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ (సె ల్ట్) సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు తెలిపారు, ఇప్పటివరకు వివిధ అంశాలపై తరగతులు నిర్వహించినట్టు ముఖ్యంగా వాటిలో ఆంగ్ల భాషపై పట్టు సాధించటానికి కావలసిన మెలుకువలు, ఇంట ర్వ్యూ లో ఎటువంటి కమ్యూనికేషన్ పాటించాలి. మార్చి 9 వరకు 40 రోజులు కొనసాగుతాయి అని, నేడు జరిగిన శిక్షణ తరగతి లో 'పబ్లిక్ స్పీకింగ్' అంశంపై వీణా రాజ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వార శిక్షణ చేసినట్టు తెలిపారు. ఎటికేట్, రియల్ లైఫ్ కమ్యూనికేషన్ అంశాల పై తరగతులు ఉంటాయి అని తెలిపారు.

ఎలక్ట్రానిక్ స్క్రీన్‌కు చిన్న పిల్లలను దూరంగా ఉంచాలి

- అపోలో హెచ్ఓడి డాక్టర్ ఎ.జగదీష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేటి ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరగడంతో పాటుగా ఎలక్ట్రానిక్ స్క్రీన్లు పిల్లలను తొందరగా ఆకర్షించడం వల్ల పిల్లలలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పిల్లలను తల్లిదండ్రులు ఎలక్ట్రానిక్ స్క్రీన్ లకు దూరంగా ఉంచాలని అపోలో హాస్పటల్ హెచ్వోడి, ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ ఏ జగదీష్ తెలిపారు. శనివారం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హెటల్లో ఆసమ్ దూడుల్స్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు అపోలో హెచ్ ఓ డి ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్. జగదీష్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ లీనా, డాక్టర్ అంకు కుమార్ లు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు స్థిరంగా కూర్చోలేకపోవడం, మాటలు రాకపోవడం, హైపర్ యాక్టినిటి, మిగతా పిల్లలతో కలవలేకపోవడం, చదువులో వెనుకబడటం, పెరుగుదల సమస్యలు, ప్రవర్తనలో తేడాలు కనిపించడం లాంటి సమస్యలు ఉన్నప్పుడు పిల్లల తల్లిదండ్రులు నక్కల గుట్ట లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కనగల తమ క్లినిక్ లో సంప్రదించాలని ఆమె కోరారు.

బహుజనుల వ్యతిరేక బడ్జెట్ ఇది



నవతెలంగాణ-హనుమకొండ

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు,గిరిజనులకు స్పెషల్ కాంపోనెంట్‌ప్లాన్ కింద రావాల్సిన నిధులు ఇవ్వలేదని, మొన్న ప్రవేశ పెట్టిన ఉపాధి హామీలో నిధులను తగ్గిస్తూ కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్‌ను రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ వద్ద ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా విముక్త చిరుతల కచ్చి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ 47.66 లక్షల కోట్ల బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రకారం రావాల్సిన వాటాను మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు బదిలీ చేసిందని, బహుజన వర్గాలను మోసిందని అన్నారు. ఎస్సీలకు ఏడులక్షల కోట్లు రావాలని, ఎస్టీలకు మూడున్నర లక్షల కోట్లు రావాలని, కానీ ఈ రెండు వర్గాలకు కేవలం 26,000 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీకి 86 వెయిల కోట్లు మాత్రమే వెచ్చిస్తూ కూలీల హక్కులను కాలరాస్తు, ఉపాధి హామీ కూలీల హక్కులను అడుగడున ఉల్లంఘిస్తుందన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజెపి ఈ బడ్జెటులో బీసిల వికాసం కోసం ఒక్కరూపాయి కేటాయించలేదని అన్నారు. వికసిత భారత్ అనే పేరుతో మోదీ ప్రకటించిన బడ్జెట్ పేదలను మాడ్చిమసి చేసేలా వుందన్నారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన ఈ బడ్జెటును అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబు రావు మాట్లాడుతూ ఎవరికీ ఉపయోగపడని ఈ బడ్జెటును దేశ ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మచ్చ దేవేందర్, సీనియర్ అంబేద్కర్ వాది బండి మొగిలి, కెయూ జెఎసి చైర్మన్ డా.మంద వీరస్వామి,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాం చందర్ రావు, రైల్వే జెఎసి నాయకులు కొండ్ర నర్సింగరావ్, విసికె పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ మహిళా నాయకులు అరుణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనుమతులు లేని వైబ్రాంట్ అకాడమీని మూసివేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ గుర్తింపు లేకుండా హన్మకొండ జిల్లా నక్కల గుట్టలో నడుపుతున్న వైబ్రాంట్ అకాడమీని మూసివేయాలని బహుజన విద్యార్థి సంఘం అంబేద్కర్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.అకాడమీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్ బహుజన విద్యార్థి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనుమతి లేకుండా అకాడమీ నడుపుతున్నారని విద్యాహక్కు చట్టం ప్రకారం మెరిట్ స్కాలర్షిప్ టెస్టులు నిర్వహించవద్దని అయినా కూడా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి 2 కోట్ల మెరిట్ స్కాలర్షిప్ అని విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పెద్ద పెద్ద బవంతులని చూపెట్టి చిన్న భవనంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా దానిలో నడుపుతున్నారని విద్యార్థి సంఘ నాయకులు ఇది ఏంటి ? అని అడుగుతే వారిని చులకనగా చేసి మాట్లాడారని వెంటనే ఆయనపై 420 కేస్ నమోదు చేసి అలాగే ఎస్సి, ఎస్టీ కేస్ అట్రాసిటీ కేసునమోదు చేసి కఠినంగా శిక్షించి అకాడమీ ని మూసివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారితో జిల్లా ఇంటర్ బోర్డు అధికారి వారితో కుమ్మక్కయ్యారని ఆయన పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఒకవేళ గనుక అకాడమీ మూసి వేయకపోతే సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం నాయకులు మహేందర్ అంబేద్కర్ విద్యార్థి సంఘం కెయూ అధ్యక్షుడు మచ్చ పవన్, విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్ శ్రీనాథ్, వివేక్, పృథ్వీరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా ఉద్యోగాలు సాధించాలి



నవతెలంగాణ-పరకాల

నేటి యువత తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా క్రీడారంగంలో రాణిస్తూ ఉ ద్యోగాలు సాధించేలా ముందుండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారి శివకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని పాత పోస్టుమార్టం ఏరియా సమీప క్రీడామైదానంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టుకూరి దేవేందర్ రెడ్డి కుమా రుడు వైఎస్ఆర్ సాయిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలతో క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారం భించి 45 రోజులుగా క్రీడాకారులు క్రికెట్ టోర్నమెంటును ఆడుతూ చివరి రోజు న పరకాల పవర్ స్టార్ క్రికెట్ టీం హనుమకొండ ఏ ఎస్ ఎక 11 స్టోన్స్ క్రికెట్ టీం పోటీ పడగా అనుమకొండ టీం గెలుపొంద డంతో ఎస్ఐ శివకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మొదటి విన్నర్‌గా 50వేల నదులతో పాటు మెమొంటో, ద్వితీయ విన్నర్‌గా 25000 నగదుతో మెమొంటోను మాన్ అఫ్ ది సిరీస్ 5000 నగదు మాన్ అఫ్ ద మ్యాచ్ మెమొంటో ప్రతి క్రీడాకారికి కన్సోలేషన్ అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో యువతకు గుర్తింపు రావాలంటే ఉద్యోగ భద్రత మాత్రమే అని అన్నారు. 2024 సంవత్సరంలో ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు పెద్ద మొత్తంలో ప్రకటించడంతో యువత అంతా ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని అన్నారు .క్రీడారంగాలు శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ పంచగిరి జయ-హరి, నాగరాజు, దేవేందర్ గౌడ్, బిక్షపతి, మచ్చ సుమన్, సిద్దు ,సాయి ,పవన్ ,చంటి పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ టికెట్ రేసులో రాజారాం



నవతెలంగాణ-సంగెం

రాబోయే వరంగల్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ కోసం సంగెంకు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గుండేటి రాజారాం దరఖాస్తు చేసుకున్నారు. శనివారం గాంధీభవన్ లో ఎన్నికల ఇంఛార్జికి దరఖాస్తు ఫారంతో పాటుగా డిపాజిట్ రుసుము డిడి అందించారు. దళిత, నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలతో ఉద్యమనేతగా పేరు పొందారు. కాంగ్రెస్ అభివృద్ధికి పాటుపడ్డారు.

పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల



నవతెలంగాణ-శాయంపేట

పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కోరారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అశోక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాల గురించి నాయకులతో చర్చించారు. అనంతరం 2023 నవంబర్ 1 లోపు డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన పట్టభద్రులు ఫిబ్రవరి 6 లోపు ఓటర్లుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని,గతంలో ఓటుహక్కు ఉన్నవారందరూ మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అశోక్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, పల్లె రాజేందర్ రెడ్డి మార్క విజయ్, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, మండల ప్రధాన కార్యదర్శులు మరపెల్లి బుజ్జన్న, చిందం రవి, వలిహైదర్,జిల్లా నాయకులు దుబాషి కష్ణమూర్తి, వరద రాజు, ప్రపంచరెడ్డి, చిరంజీవి, రజనీకాంత్, కుమార్, కొమురయ్య పాల్గొన్నారు.

నేడు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ,హనుమకొండ జిల్లా కమిటీ విస్తత సమావేశం నేడు ఉదయం 10 గంటలకు టీఎస్ యుటిఎఫ్ భవన్, హంటర్ రోడ్ లోని దీన్ దయాల్ నగర లో జరుగుతుందని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి పెండెం రాజులు తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం - విశ్లేషణ తదితర అంశాలపై చర్చలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కే సోమశేఖర్, ఎస్ మల్లారెడ్డి, కే రంజిత్ కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

బీఆర్‌ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా

కాంగ్రెస్‌లో చేరతారనే సమాచారం...?



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్‌ఎస్‌కి మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. బీఆర్‌ఎస్‌లో తనకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపీ సీటు విషయంలో తనపై నిర్లక్ష్య ధోరణితో బీఆర్‌ఎస్ అధిష్టానం ఉన్నందు వల్లే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్‌కు రాజీనామా లేఖను పంపినట్లు ప్రకటించారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపాదను మున్షీని, మంత్రి శ్రీనివాస రెడ్డిని కలిశారు. కాగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరే యోచనలో ఉన్నట్లు సంబధిత వర్గాల ద్వారా స్పష్టమవుతోంది.

బాధ్యతగా పన్నులు చెల్లించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యతగా ఇంటి, నల్ల పన్నులను చెల్లించాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అన్నారు. శనివారం, పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటి, నల్లా, ఇతర పన్నులపై మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో 32 శాతం పన్నులు వసూలయ్యాయన్నారు. ట్రేడ్ లైసెన్స్ పై వ్యాపారులకు అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో తోడ్పాటునందించాలని పిలుపు నిచ్చారు. వ్యాపారస్తులు ఉత్తమ నిబంధనలకు లోబడి ట్రేడ్ లైసెన్సులు పొందాలన్నారు. ఎప్పటికప్పుడు పన్నులను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, కౌన్సలర్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



16న సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

ఫిబ్రవరి 16న కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయంలో డిపిఓ రంగాచారికి గ్రామ పంచాయతీ ఉద్యో కార్మికులు సమ్మెలో ఫిబ్రవరి 16న పాల్గొంటున్నారని తెలియజేస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటానికి సిద్ధమైందన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు నెలకు రూ. 26,000 ఇవ్వాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరు మాసాల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా రూ.10 లక్షలు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఫిబ్రవరి16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో జనగామ జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, యూనియన్ నేతలు బసవ రామచంద్రం, ఏ.వెంకటరెడ్డి, గుర్రం లాజర్, జి.ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా నేత, పాలకుర్తి విజేత ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పాలకుర్తిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్ఎస్వి రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల సంధ్యారాణితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 15ఏళ్లుగా ప్రజలు అనగదొక్కబడ్డారని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు హరీష్, యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలత నాగన్న, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదిపాక భాస్కర్, గూడూరు గ్రామాధ్యక్షులు బెల్లి దేవేందర్ యాదవ్, శాతాపురం గ్రామాధ్యక్షుడు కొసిరబోయిన కృష్ణమూర్తి యాదవ్, సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న, బొందుగుల కొండయ్య యాదవ్, పసులాది యాకయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముత్తారంలో తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు నలమాస రమేష్ గౌడ్, ఈరవెన్నులో బిర్రు సోమేశ్వర్, దుబ్బతండా, ఎస్సి కేవులతండాలో గుగులోతు యాదలక్ష్మి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముత్తారం పాఠశాలలో రమేష్ విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

కొడకండ్ల : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండలాధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి పండ్లు, మిఠాయిలు పంచారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ ఆధ్వర్యంలో సీతారాంపురం అనాధవృద్ధ శరణాలయంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు సురేష్ బాబు, సురంజన్ రెడ్డి, రాంచంద్రు నాయక్, ఓడపల్లి రవీందర్, నాగరాజు, నరేందర్, మాసంపెల్లి మహేందర్, పులిపంపుల భాస్కర్, పులిపంపుల సురేష్, శ్రీనివాస్, బట్ట యాదగిరి, బట్ట అబ్బయ్య, గొడిషాల శ్రీనివాస్, యూత్ విభాగం నాయకులు కొంగరి ఉమేష్, చింత శ్రీకాంత్, చింత నిఖిల్, జిలకర కిషన్, సాయి, పూర్ణచందర్ పాల్గొన్నారు.

సేవలో లభించే సంతృప్తి వెలకట్టలేము

నవతెలంగాణ-రఘునాథపల్లి

సమాజంలోని అవసరార్తుల కు అవసర సమయంలో ఆదుకోవడంలో లభించే సంతృప్తి వెలకట్ట లేమని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ ఖిలాశాపుర్, జనగామ ఆబాద్ సంయుక్తంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్‌క్లబ్‌కు చెందిన పూర్వ అధ్యక్షుడు పబ్బా చంద్రశేఖర్ సౌజన్యంతో 125 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. ఖిలాశాపుర్ అధ్యక్షుడు డాక్టర్ కుమార్ అధ్యక్షత వహించగా హెచ్ఎం భగవాన్ రెడ్డి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ క్రిష్ణ జీవన్ బజాజ్, కార్యదర్శి సురిగల భిక్షపతి, సురేశ్ కుమార్, డాక్టర్ రమేశ్, నాసగోని పరశురాములు, రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

- బమ్మెర పోతన భాగవతాన్ని నేటి తరాలకు తెలియచేయాలి
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాసరావు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాలు పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాస రావు అన్నారు. శనివారం పాలకుర్తి, బమ్మెర గ్రామాలలో పర్యటించి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బమ్మెర పోతన సమాధిని సందర్శించారు. బమ్మెర గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ సెల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా అగ్రి లీగల్ ఎయిడ్ సెల్‌ను తెలంగాణ హైకోర్టు ద్వారా పాలకుర్తి మండలంలో స్థాపించడం చాలా గర్వకారణమన్నారు. పాడి, భూ సమస్యల గురించి, రైతులకు ప్రతి చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఈ సెల్ ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు భూమి చట్టాల గురించి, వారి సమస్యల గురించి ఈ సెల్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. బమ్మెర పోతన రచించిన భాగవతాన్ని నేటి తరానికి దానివిశిష్టతను తెలియజేయాలన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డీ. రవీందర్ శర్మ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సీ.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఈ.సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.బిక్షపతి, ఎం.స్టీవెన్, స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ రామ్ మూర్తి, గ్రామస్తులు రావా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, మాడరాజు యాకయ్య, డి. శంకరయ్య న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీలు...

జనగామ : తెలంగాణ హైకోర్టు జడ్జి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాస రావుకు జిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య డిజిపి సీతారాములు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శనివారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి జిల్లా పరిస్థితులను గురించి చర్చించారు.



జనగామ కోర్టును సందర్శన...

జిల్లా పర్యటనలో భాగంగా హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్ రావు జనగామ జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టులోని బార్ కౌన్సిల్ హాల్లో న్యాయవాదులతో మాట్లాడారు. న్యాయవాదులు చెప్పిన పలు సమస్యలను విని వాటి పరిష్కారానికి హైకోర్టు పాలన విభాగం దృష్టికి తీసుకు వెళ్తారని సానుకూలంగా స్పందించారు. జిల్లా కోర్టుకు వచ్చిన జస్టిస్ శ్రీనివాసరావుతో పాటు జనగామ జిల్లా జడ్జి రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి శ.విక్రమ్ను, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సుచరితలను బార్ అసోసియేషన్ తరపున బార్ అసోసియేషన్ హాల్‌కు ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు జిల్లా కోర్టులను పాలు సమస్యలను జస్టిస్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కోర్టులో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక హాల్ కేటాయించాలని, అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారుల గురించి క్యాంటీన్, జిరాక్స్ మిషన్ ఏర్పాటు చేసుకోవడానికి బార్ అసోసియేషన్‌కు పర్మిషన్ ఇవ్వాలని కోరారు. అదనపు జిల్లా కోర్టు, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు జనగామలో విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కోర్టు పైకి వెళ్లడానికి క్లైంట్స్‌కు లిఫ్ట్‌ఏర్పాటు, సబ్ జైల్‌ను చంపక్ హిల్స్‌కు తరలించి నూతన జిల్లా కోర్టును ఇదే కోర్టు అవరణలో నిర్మించాలని వివరించారు. వారు సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై హై కోర్టు కమిటీలో పెడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ ఉప్పలయ్య, జాయింట్ సెక్రెటరీ జమాల్ షరీఫ్, ట్రెజరర్ రవి, లైబ్రరీ సెక్రటరీ రాజశేఖర్, మహిళా సెక్రటరీ బిర్రు స్వప్న, న్యాయవా దులు ప్రసాద్‌రావు, జాన్ రెడ్డి రవీందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి పానుగంటి శ్రీనివాస్, నాగరాజు శర్మ, లక్ష్మణ స్వామి, శ్రీ రామ్ శ్రీనివాస్, సత్తయ్య, గాజుల రవీందర్, ఏజి పి.రాంగోపాల్, జిల్లా కోర్టు పీపీలు అనగందుల బిక్షపతి, స్టీవెన్, సబ్ కోర్ట్ పిపి శ్రీదేవి, డిఫెన్స్ కౌన్సిల్ చైర్మన్ మంచాల రవీందర్, జోత్స్న రాగల్ల శ్రీహరి, ఆకుల శ్రీనివాస్, పెండ్లి అశోక్ రెడ్డి, సునీత రెడ్డి, కవిత, పద్మా రెడ్డి, దేవర, గుమస్తాలు వుస్కూరి రఘు, కాజా పాషా, పోచయ్య, కిషన్, నరేష్, బాలస్వామి, మధు, అశోక్ పాల్గొన్నారు.

దళిత బంధు సమస్యను పరిష్కరించాలి

- తమ్ముడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చొరవ తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-జనగామ



దళిత బంధు విషయంలో డబ్బులు వసూలు చేశారని వచ్చిన సమస్యను జనగామ ఎమ్మెల్యే తమ్ముడు పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. దళిత బంధు పథకం ఇప్పిస్తానని చెప్పి దళితుల వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపిస్తూ శుక్రవారం హనుమంతపూర్‌లోని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫామ్ హౌస్ వద్ద బాధితులు ఆందోళన చేశారు. బాధితుల వద్ద డబ్బులు వసూలు విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ శనివారం జిల్లా కేంద్రంలోని ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండాఅర్హులైన కొందరికి దళిత బంధు ఫలాలు అందాయన్నారు. మద్దూరు మండలానికి చెందిన బద్దిపడగ కృష్ణారెడ్డి కొందరిని వెంటనే వచ్చి ఫామ్ హౌస్ వద్ద ఆందోళన చేయడం అవివేకం అన్నారు. తమకు ఆ డబ్బులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వాస్తవంగా బాధితుల వద్ద డబ్బులు వసూలు చేస్తే ఎవరో గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ విషయంలో తమ్ముడు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేకుంటే పార్టీ పరువు బజారున పడుతుందన్నారు. కొందరు కావాలనే తమపై బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారన్నారు. తాను టిఆర్ఎస్ జనగామ టికెట్‌ను అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు మనస్ఫూర్తిగా వదిలేశానన్నారు. అప్పటి నుండి నేటి వరకు పార్టీ ఆదేశాలు పాటిస్తూనే ఉన్నానన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే తమ్ముడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ విషయంలో కల్పించుకొని వాస్తవంగా డబ్బులు వసూలు చేస్తే వారి నుండి కట్టించి పార్టీ పదవి పరువు కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. సిద్ధిలింగం, టిఆర్ఎస్ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి రెండెకరాల భూదానం

- అభినందించిన శాశన సభ మండలి వైస్ చైర్మన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-జనగామ



గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం తమ సొంత పట్టా రెండు ఎకరాల భూమిని గ్రామం కోసం ఇచ్చి ఆగ్రామ మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నరసయ్య మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కీర్తి నరసయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు అభినందించారు. జనగామ మండలం వెంకిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య తండ్రి కీర్తి వెంకట్రామయ్య-రుక్కమ్మ జ్ఞాపకార్థంగా, కీర్తి వెంకట్రామయ్య-రుక్కమ్మ జ్ఞాపకార్తంగా రూ. కోటి విలువైన భూమిని గ్రామ అభివృద్ధి కొరకు భూదానాన్ని చేశారు. ఈ సందర్భంగా శనివారం వెంకిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బండ ప్రకాష్, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు ముఖ్యఅతిథితుల చేతుల మీదుగా సంబంధిత భూ పత్రాలను గ్రామపంచాయతీకి అంకితం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని గ్రామ ప్రజలకు అందజేయడం కీర్తి లక్ష్మీనరసయ్య ఆదర్శనీయుడని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. ఈ భూమిలో ప్రభుత్వ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. అందుకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. గ్రామం కోసం కోట్ల విలువ చేసే రెండు ఎకరాల భూమిని ఇచ్చి కీర్తి లక్ష్మీ నరసయ్య గొప్ప మనసును చాటుకున్నాడని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. కీర్తి లక్ష్మీ నరసయ్య కుటుంబ సభ్యులను అభినందించి గ్రామాభివృద్ధి ఎమ్మెల్సీ నిధులను కేటాయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి లక్ష్మీనరసయ్య కుటుంబ సభ్యులు కీర్తి వీరేందర్ ముదిరాజ్, కీర్తి వెంకటేష్ ముదిరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చింతలకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కథనం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని చింతలకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి రాత్రికి రాత్రే హిటాచి, జెసిబిల సహాయంతో పెద్దపెద్ద ట్రక్కుల ద్వారా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. చెరువు కట్టను అక్రమంగా తొలగించి చెరువులోని మట్టిని హిటాచి జెసిబిల సహాయంతో తోడి ఆ మట్టిని స్థానికంగా నిర్వహిస్తున్న ఒక ఇటుకబట్టికి తరలించినట్లు తెలిసింది. చెరువులోని మట్టి వ్యవసాయదారులకు ఉపయోగపడుతుందని వ్యవసాయదారులకు ఉపయోగపడే మట్టిని ఇటుక బట్టి యజమానికి అక్రమంగా తోడిపెట్టడంతో సహకరించిన హిటాచి, జెసిబి, యజమానులపై చర్యలు తీసుకోవాలని 29/01/24 రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ పోలీసులు పట్టుకోకపోవడంతో వారికి సహకరించారని అభియోగం స్పష్టంగా కనబడుతుంది. అలాగే రెవెన్యూ అధికారులు సైతం వారికి సహకరించినట్లు తెలుస్తుంది. నాలుగు రోజులైనా పట్టించుకోకపోవడంతో ఆయకట్టులోని రైతులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అటుగా వెళుతున్న 'నవతెలంగాణ' విలేకరికి తెలపడంతో ఇట్టి విషయం బహిర్గతమైంది ఇప్పటికైనా అక్రమంగా మట్టిని తోడిన ఇటుకబట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.



నాలుగు రోజులైనా ఇక్కడికి వచ్చిన నాధుడు లేడు : ఏనుగుల ఆగయ్య

మేము గత నాలుగు రోజుల క్రితం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఇప్పటికీ ఇక్కడికి వచ్చి పరిశీలించిన నాధుడే లేడని ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ప్రాథమిక తరగతుల్లో ప్రతిభ చూపించాలి : డిఇఓ కె.రాము

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థులు ప్రాథమిక తరగతుల్లో ప్రతిభ చూపించినప్పుడే ఉన్నత తరగతుల్లో రాణించగలుగుతారని జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము అన్నారు. శనివారం జనగామ మండలం పసరమడ్ల ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల్లో 1వ నుండి 5వ తరగతతుల వరకు చదువుతున్న విద్యార్థుల ఎఫ్ఎల్ఎస్ (తొలిమెట్టు) కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మండల నోడల్ అధికారి రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఇఓ ముఖ్యఅతిథిగా



హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలని, చదవడం రాయడంలో ఉత్తమ ప్రతిభ చూపించాలని, గణితంలో అంకెలను గుర్తించే చతుర్విధ ప్రక్రియలో పట్టు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 11 అంశాలలో పోటీలు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కథలు చెప్పుట, చదవడం, చిత్రలేఖనం, గ్రూప్ డాన్స్, గణితంలో క్విజ్ తదితరాంశాల్లో విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భగవాన్, ఏఎంవో శ్రీనివాస్, ఎంపీపీ మేకల కళింగరాజు, ఎంపీఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మేడారం జాతర నిర్వహణకు ఎస్పీ శబరిష్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్

- ముఖ్యాతిథిగా మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి
- సిబ్బందికి జాతర మార్గదర్శకాలను జారీ చేసిన అధికారులు

నవతెలంగాణ-ములుగు

సమ్మక్క సారక్క మేడారం జాతరకు కోట్లలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా సాగేలా శనివారం మేడారంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పోలీస్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి మాట్లాడుతూ గత జాతరలో ట్రాఫిక్ విభాగనికి ఇంచార్జ్‌గా పనిచేసిన అనుభవం ఉందని, జాతరలో ముఖ్యమైన విభాగం ట్రాఫిక్ నిర్వహణ మాత్రమేనని, పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో రూట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతీ ఒక్క పోలీస్ ఓపికతో ప్రేమతో స్పందించాలని సానుకూలంగా స్పందించాలని పస్రా నుండి మేడారం వరకు ఎక్కడ కూడా వాహనాల రద్దీ ఏర్పడకూడదన్నారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఉన్నత అధికారులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జాతర పనులపై స్పష్టమైన వివరణను అందించారు. ఇందులో భాగంగా రిసెప్షన్ డ్యూటీస్, ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రూట్ మొబైల్ పార్టీస్, ప్రతి 4 కిలోమీటర్లకు పోలీస్ ఔటపోస్ట్, సైన్ బోర్డ్స్, రద్దీ విఐపి, వివిఐపి భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, మీడియా, విఐపి పాసులు వంటి అంశాలపై సిబ్బందికి మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఐజి నోడల్ అధికారులతో వివిధ పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి తగు సూచనలను అందించి ఎవరికి కేటాయించాబడిన సెక్టర్స్‌ని వాళ్ళు భౌతికంగా సందర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, సిరిసిల్ల డిసిపి సుదీర్ కేకన్, ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్తలతో పాటు ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



జాతరకు 105 కోట్లు : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

జాతరకు భక్తుల సౌకర్యార్థం సకలసౌకర్యాలు కల్పించడానికి 105 కోట్ల ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సీతక్క తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని మాల్యలలోని సమ్మక్క, కొండాయి గ్రామంలోని గోవింద రాజుల, నాగులమ్మ దేవాలయాలను శనివారం మంత్రి పర్యటించి దర్శించుకున్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ కోటి మందికి పైగా భక్తులు వచ్చే జన జాతరకు ప్రభుత్వం 105 కోట్ల రూపాయిలు కేటాయించి సలక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. మేడారం జాతరకు వచ్చే రహదారుల పనుల దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. కొండాయి నుంచి ఊరాట్టం వచ్చే రహదారి విషయంపై అటవీ అధికారుల అనుమతి కొరకు మంత్రి కొండా సురేఖతో చర్చించి తొందరలోనే అటవీ ఉన్నత అధికారులతో మాట్లాడి రహదారి పూర్తి చేస్తామన్నారు. జాతర పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో కోండాయి మల్యాల దొడ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి. ఇక్కడి గ్రామాలను జాతర అనంతరం వరద ముంపు ప్రాంతాలను వేరే ప్రాంతాలకు తరలించడమా..? గ్రామ చుట్టూ వరద రాకుండా కరకట్ట నిర్మించాలా..? విషయం పై ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి నివేదిక తెప్పించి ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ సిరిషెట్టి సంకీర్త్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహుని సేవలో పంచాయతీ రాజ్ డైరెక్టర్

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి తెలంగాణ పంచాయతీరాజ్ రాజ్ డైరెక్టర్ హనుమంత రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మల్లూరు ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ పూజారులు రాజశేఖర శర్మ రినోవేషన్ కమిటి చైర్మన్ నూతులకంటి ముకుందంలు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి గర్భాలయంలో పూజలు చేశారు. ఆలయ వేశేషాలు,స్థలపురాణం వివరించి స్వామి వారి శేషవస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఎల్పిఓ స్వరూపరాణి, ఇంచార్జి ఎంపీడీవో ఆలేటీ సుదర్శన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదింట్లో పెళ్ళికి కల్యాణ లక్ష్మి చెక్కులకు సంబంధించిన నిధులు సత్వరం పంపిణీ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే మురళి నాయక్ క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 18 చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, కౌన్సిలర్లు పోతురాజు రాజు, హరి, డాన్ శీను, తాళ్ళపల్లి జగన్, డిప్యూటీ తహసిల్దార్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్, గణపురపు అంజయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రవీణ్‌పై బహిష్కరణ ఎత్తివేయాలి

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న భూక్య ప్రవీణ్ నాయక్‌ను కాంగ్రెస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి చేసిన ప్రకటన ఉపసంహరించుకొని బహిష్కరణ ఎత్తివేయాలని కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి, జగత్రావుపేట ఎంపీటీసీ బానోత్ మోహన్ జీ, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బేషరతుగా భూక్యా ప్రవీణ్ పై బహిష్కరణ వేత్తివేయాలి లేదంటే అధిష్టానాన్ని ఆశ్రయిస్తామన్నారు. గిరిజన బిడ్డ ప్రవీణ్ నాయక్ ఎదుగుదల ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గెలుపులో భూక్యా ప్రవీణ్ కీలకపాత్ర పోషించాడని, కష్టపడి పనిచేసే నాయకుల్ని పార్టీ వదులు కోవద్దని పేర్కొన్నారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

నవతెలంగాణ-మహబూబాబాద్



సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలని, త్రాగునీరు కొరత రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి పై పటిష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, ములుగు కలెక్టర్ కార్యాలయం నుండి పిఆర్ కమిషనర్ హనుమంత రావుతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లు, సంబంధిత జిల్లా అధికారులతో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టి పారిశుధ్యం, నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జాతరలో భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు స్వయం సహాయక సంఘ మహిళలకు ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ తరలింపుపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల తయారును స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వివరిస్తూ ప్రత్యేక అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలతో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యకలాపాలన్ని సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, జడ్పి సిఏఓ రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే చెల్లించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు హరి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే చెల్లించాలని టిఎస్ యూటీఎఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో హరినాయక్ మాట్లాడారు.అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం ప్రకటన చేసి దాదాపు రెండు నెలలు అయినా కూడా ఇప్పటివరకు డిఏలకు సంబంధించిన జీవోలు విడుదల కాలేదన్నారు. ఆదివారం జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో తక్షణమే పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జి.సంజీవ, కే.శ్రీనివాస్, సభ్యులు పి.ప్రసాద్, కే.భరత్ కుమార్, జి.రాంజీ, ఎం.కుమార్, ఎస్.నాగేశ్వర రావు, జె.వీరస్వామి పాల్గొన్నారు.

5న ఎన్ఆర్ఈజీఎస్ 15వ విడత ప్రజా వేదిక

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 5న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎపిఓ సజన్ స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీలలో భాగంగా 1/12/2021 నుండి 31/3/2023 వరకు ఉపాధి హామీ పనుల చెల్లింపులకు సంబంధించిన జనవరి 18 నుండి ఫిబ్రవరి 1 వరకు అయా గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీలో గుర్తించిన అంశాలపై జరగనున్న ప్రజా వేదికలో ప్రజాప్రతినిధులు, ఉపాధి శ్రమ మిత్రులు, ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

- వ్యాకాసా జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రామీణ వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య విమర్శించారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు.అనంతరం వీరయ్య మాట్లాడుతూ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి కేటాయింపులు పెంచలేదని, ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయిస్తేనే వందరోజుల పని కల్పించవచ్చు కానీ 80 వేల కోట్లతో ప్రతి జాబ్ కార్డుకు 35 రోజుల పనికి మాత్రమే ఆ బడ్జెట్ సరిపోతుందని మిగతా రోజుల ఉపాధి సంగతి ఏమిటని ప్రశ్నించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగుపరుచుటకు బడ్జెట్లో నిధులు పెంచేది పోయి తగ్గించారని, విద్య, వైద్యం పేదలకు దూరమయ్యే స్థితిలో బడ్జెట్ ఉందని, ఇలాంటి చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, టౌన్ అధ్యక్షులు గుండు సురేష్, కార్యదర్శి ఏలూరు వీరభద్రం, నాగరాజు, రవి, దర్గయ్య, శ్రీను పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లకు పైసలు : శాంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



మిషన్ భగీరథ డబ్బులు మొత్తం కేసీఆర్ కుటుంబం ఆస్తులు అమ్మి కట్టాలని, ఒక్కోనల్లాకు రెండు వందల రూపాయలు కట్టాల్సిరావడం దారుణమని కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి శాంతన్ రామరాజు విమర్శించారు. శనివారం మిషన్ భగీరథ నల్లలపై సర్వే చేస్తుండగా రామరాజు శాంతన్ రామరాజుమాట్లాడారు. ఇంటింటికీ భగీరథ నల్లాలు ఉచితంగా ఇస్తున్నామంటూ నమ్మబలికి డబ్బులు చెల్లించే విధంగా బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం కేసీఆర్ మోసానికి నిదర్శనమన్నారు. మిషన్ భగీరథ డబ్బులు మొ త్తం కేసీఆర్ కుటుంబం ఆస్తులు అమ్మి కట్టాలన్నారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి కేసీఆర్ కుటుంబ ఆస్తులను తెలంగాణ ప్రజలకు పంచాలని విజ్ఞప్తి చేశారు.పట్టభద్రులు, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట సురేష్, మేనక రామరాజు, గుండోజు ఉమ, భారతమ్మ, తిరోత్తమాల విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రైలు కింద పడి రైల్వే ఉద్యోగి ఆత్మహత్య



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని తాళ్లపూస పల్లి శివారు రైల్వే ట్రాక్ వద్ద రైల్వే ఉద్యోగి ఆత్మహత్య వివరాలు బరిగేల పాండు (42) కేసముద్రం- తాళ్లపూసలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య కేసముద్రం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం చివర డౌన్ మైన్ లైన్ పై వెళ్ళు గుర్తు తెలియని రైలుబండి కింద పడి ఆత్మహత్య చేసుకోవడం కొనడం వలన శరీరం నడుము వద్ద ముక్కలు ముక్కలై డౌన్ మెయిన్, అప్ మెయిన్ లైన్స్ ట్రాకుల మధ్యలో పడి అక్కడికక్కడే చనిపోయిడు. శవ పంచనామా అనంతరం మృతుని శవాన్ని మృతుని భార్య సౌజన్యకు ఐఓ రాజు ఆర్‌పిఎస్ వరంగల్ అప్పగించారు.

గుండెపోటుతో విశ్రాంత ఉద్యోగి మృతి



గార్ల : గుండెపోటుతో విశ్రాంత ఉద్యోగి మృతి చెందిన విషాద సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి మహమ్మద్ అబ్దుల్ అజీమ్(71) మధ్యాహ్నం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఒక్క సారిగా కుప్ప కూలిపోగా గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక సిహెచ్‌సి ఆస్పత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య అధికారి అర్జున్ అప్పటికే అబ్దుల్ అజీమ్ మృతి చెందినట్లు ధృవీకరించారు. అప్పటిదాక కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ఉన్న అజీమ్ గుండెపోటుతో ఒక్క సారిగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదనలు పలువురిని కంట తడిపెట్టించాయి.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన అనుబంధ కార్మిక సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య గణనీయంగా పెరిగిందని, కార్మికులు మరింత క్రింది స్థాయికి కూచించక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఏప్రిల్‌లో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తుందని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టుగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల్లో కాంట్రాక్టు పద్ధతిని ఆపి, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలు అన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్ 10 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్‌లను ప్రైవేటీకరణ చేయవద్దని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్(ఎన్ ఎంపి)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దేశప్రజలందరికీ సార్వత్రిక, నాణ్యమైన ఆరోగ్యం, విద్య, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలనే డిమాండ్‌లతో జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, అంబటి వీరాస్వామి, మౌలానా, నీలా, కృష్ణ కుమారి, రమాదేవి, కౌసల్య, టి.రమా,మల్లయ్య, జి.మల్లేశ్వరి, రేణుకా, ప్రవీణ్, సర్వాన్, సైదులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా

- కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్, సెయింట్ పాల్ పాఠశాల అధినేత ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం ఫాస్టర్ ఫెలోషిప్‌ను థామస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రైస్తవులు అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్, బీజేపీలు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాబోయే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ ఆనంద్ కుమార్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మార్టిన్ లూతన్, రెవ, గడ్డం ప్రతాప్, జలగం జాషువా, దండుగుల సుధాకర్, ఎడ్ల వెంకటరత్నం, రడపాక ఆనందం పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

ఉచిత మగ్గం వర్క్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిష్ణాతులైన ట్రైనర్లతో శిక్షణ కల్పించి, మహిళలకు సర్టిఫికెట్ అందజేస్తామని చెప్పారు. మగ్గంవర్క్ ఉచిత శిక్షణ కోసం 9948170538 సంప్రదించాలని కోరారు.



సమయం వృథా చేయద్దు : డీఈవో

నవతెలంగాణ-గంగారం/కొత్తగూడ

విద్యార్థులు మేలుకొని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల ఎస్ఏఐ పరీక్ష ఫలితాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఏటూ పరీక్షకు 42 రోజుల సమయం ఉన్నందున విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులో టెన్ బై టెన్ తెచ్చుకోవాలని చెప్పారు.అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, సుమన్, సాంబయ్య జుమ్యాలాల్, రాణి, బేబీ, పుష్పనీల, కొమురయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంటు వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-చిన్నగూడూరు

లైంగిక అంటూ వ్యాధులపై వైఆర్జీ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జయ్యారం గ్రామంలో విలేజ్ లెవెల్ లోకల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన ఆస్పత్రి సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవి ఎయిడ్స్, హెపటైటిస్ బీ అండ్ సీ, టీబీ, ఎస్టిఐ, సుఖ లైంగిక వ్యాధులపై అవగాహన కల్పించారు. యువత క్షణిక సుఖాల కోసం జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. ప్రతిఒక్కరూ హెచ్ఐవీ పరీక్ష చేసుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్నటువంటి వాళ్ల పట్ల విచక్షణ రహితంగా చిన్న సూపు చూసినట్లయితే చట్టపరమైన చర్యలు,రెండు లక్షల రూపాయలు, జైలు శిక్ష ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్లు సంధ్య, విజయ, పంచాయతీ కార్యదర్శి దాస్, అంగన్వాడీటీచర్లు, ఆశవర్కర్, యువకులు పాల్గొన్నారు.





టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుట్ల మధు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 9, 10న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుట్ల మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ అంటే పోరాటాలే కాదు విద్యార్థులను విద్యలో చైతన్యపరిచేందుకు ఈ టాలెంట్ టెస్టులుతో పాటు కొన్ని అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతిభ కనబరిచి గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948154021 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహేష్, వినయ్, ప్రవీణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

సీఎం సలహాదారును కలిసిన బోప్పా నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు



సీఎం సలహాదారు హర్కర వేణుగోపాలరావును బ్రాహ్మణ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తొర్రూరు వాసి, బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్‌తో పాటు పలువురు శనివారం హైదరాబాదులో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. పలు అంశాలపై సీఎం సలహాదారుతో బ్రాహ్మణ సంఘ నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వింజమూరు సుధాకర్ మాట్లాడుతూ బ్రాహ్మణ పరిషత్‌కు నూతన చైర్మన్‌ను నియమించాలని, బ్రాహ్మణులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిన తొర్రూరు వాసి వింజమూరి సుధాకర్‌కు కార్పొరేషన్ పదవి అప్పగించాలని పలువురు సీఎం సలహాదారును కోరారు. సీఎం, మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిమ్స్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ సీతారామయ్య, విద్యావేత్త వేదాంతం, బోప్పా అధ్యక్షుడు సుశీల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ



ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అర్హులైన అందరికీ పథకాలు అందుతాయని వాటి అమలుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎంఎల్ఏ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనం, గ్రంథాలయ ప్రారంభోత్సవం, హెల్త్‌సబ్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మొత్తాన్నిదోచుకుని మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన విమర్శించారు. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ రెండు పథకాలను ఈ నెలలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకురావడం జరుతుందన్నారు. రాష్ట్ర ఖజాన ఖాళీగా ఉండి, బడ్జెట్ ఎంత మైనస్లో ఉన్న ఏ రూపంలో కూడా ప్రజలపై భారం మోపకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మూడు నెలల నుండి ఒకటవ తారీఖున జీతాలు పడుతున్నాయని తెలిపారు. కెసిఆర్ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ గతంలో ఎప్పుడు అబద్ధాల హామీలుఇవ్వలేదని, నిరుపేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పథకాలను రూపొందించిందని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తప్పక అమలు చేసి అర్హులైన ప్రతి లబ్దిదారుడికి చేరే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం పూసలతండా వద్ద ఎస్ఆర్ఎస్పి కాలువకు సందర్శించి పరిశీలించారు. రైతులకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాములను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు నూకల శ్రీనివాస్ రెడ్డి, నూకల శ్రీరంగారెడ్డి, కేతిరెడ్డి సుధీర్రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్న, ఎంపిటిసి బానోతు రామన్న, గుగులోతు రవినాయక్, షేక్. అప్జల్, అప్సర్, దేవరశెట్టి లక్ష్మి నారాయణ, గుండగాని వేణు, ప్రమోద్, జాటోతు సురేష్, సుధాకర్, మధుసూదన్, వెంకన్న, మాజీ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ సాంబయ్యను సన్మానించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని బేరువాడ గ్రామ మాజీ సర్పంచ్ బేరువాడ ముదిగిరి సాంబయ్యను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వారు పాఠశాలలో చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ అయిన తర్వాత పాఠశాల పై ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రౌండ్ లెవెల్, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచారని, మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, రాజు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీలత, శోభ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి ఆధునిక సైన్స్ సమాజంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని మహబూబాబాద్ జిల్లా అదన కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం చెకుముకి సంబరాలు ముగింపు సమావేశానికి అడిషనల్ జిల్లాకలెక్టర్ రెవెన్యూ డేవిడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మనం చదివే విషయాలలో సైన్స్ ముఖ్యంగా ఉంటుందన్నారు. పరీక్షించిన తర్వాతే నమ్మే అవకాశం ఉంటుందని, చెకుముకి లాంటి కార్యక్రమాల వల్ల మరింత స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న జెవివి జిల్లా శాఖను అభినందించారు. విశిష్ట అతిథిగా డాక్టర్ వెంకట్రాములు మాట్లాడుతూ ఎంతో శ్రమించి ఇక్కడికి రావడం మాములు విషయం కాదని, ప్రతి భాగస్వామి విజేతనేనని, సంబరంగా చెకుముకి పరీక్ష నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. రాష్ట్ర బాధ్యులు, డాక్టర్ రాములు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకొని ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ సంస్థ పని తీరును, పాల్గొన్న విద్యార్థుల వివరాలు, విజేతల వివరాలు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి : డాక్టర్ అనిల్ గుప్తా

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పరిశోధించే ఆలోచన పెంపొందించుకోవాలని ప్రముఖ అదంతా వెదురు డాక్టర్ భువనగిరి అనిల్ గుప్తా అన్నారు. శనివారం తడకమల్ల బ్రహ్మం అధ్యక్షతన, స్థానిక రవిచంద్ర కన్వెన్షన్స్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ దంతవైద్యులు అనిల్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో సైన్సుపట్ల అవగాహన కల్పించేందుకు, ప్రశ్నించే తత్వం ఇనుమడింప చేసేందుకు, పరీక్షలను పోటీగా కాకుండా సంబరంగా నిర్వహించడం అభినందనీయమని, నిర్వహణకు కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రముఖ వైద్యులు, జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే సంబరంగా చెకుముకి పరీక్ష నిర్వహించడం అభినందనీయమని, అబ్బుర పరిచే ఏర్పాట్లు గల రవిచంద్ర కన్వెన్షన్స్‌లో అంగరంగ వైభవంగా జరపడం కన్నులపండుగగా ఉందన్నారు. జెవివి రాష్ట్ర బాధ్యులు, రిటైర్డు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాములు అబ్జర్వర్‌గా హాజరై డాక్టర్ అనిల్ గుప్తా, డాక్టర్ నెహ్రూ నాయక్‌లతో సంయుక్తంగా ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం నింపడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకుని ఈ ఎగ్జామినేషన్ ఉంటుందని సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మంగపతిరావు, మైస నాగయ్య, జిల్లా కోశాధికారి సాహితీ శ్రీనివాస్, 18 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, గైడ్ టీచర్స్, తల్లి దండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణస్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇనుగుర్తి



శనివారం రోజున ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కురెళ్ళి సతీష్, కేసముద్రం మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లాప్రచార కమిటి కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజి జెడ్పీటీసీలు కదిర సురేందర్, బండారు వెంకన్న, గ్రామాధ్యక్షులు రావుల మల్లేశం, సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఇస్లావత్ బాలు, నునవత్ శ్రీను, భద్రు, రామారత్ కీమా, బానోత్ ఈరు, పోలెపాక నాగరాజు, ఇస్లారతచందు, ఆరెందుల రాజు, మల్లం అజయ్, శేరు శ్రీను, గుగులోత్ మహేందర్, గోసుల మల్లేష్, కొట్టం మాకమూర్తి, ప్రభాకర్, మహిళతురాలు, ఒగ్రెకవిత, కుమార్, రాజేందర్రెడ్డి, తరివరప పాల్గొన్నారు.

పాలకులం కాదు.. సేవకులం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

బీఆర్ఎస్ నియంత పాలనకు విసిగి వేసారి ప్రజలు కాంగ్రెస్‌కి అధికారం అప్పగించారని, ప్రజల ఆకాంక్ష మేరకు తాము పాలకులుగా వ్యవహరించకుండా సేవకులుగా పనిచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో భాగంగా ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని, త్వరలో మరో రెండు పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈనెల 6న ఇనుగుర్తి మండలం కోమటిపల్లి, చిన్ననాగారం గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహిస్తామని చెప్పారు. గ్రామాల్లో పేరుకు పోయిన సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో మొక్కు తీర్చుకున్నారు. అర్చకులు శ్రీనివాసచార్యులు, వాగ్విజయ బట్టర్ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేను దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం మండలాధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్రెడ్డి, పీసీసీ సభ్యుడు దసురు నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల మల్లేశం, బండారు దయాకర్, మాజీ సర్పంచులు బాలు నాయక్, నీలం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీఎన్జీవో నూతన సంవత్సరం 2024 డైరీని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బూరుగు రవి ఆధ్వర్యంలో కలెక్టర్ భవిష్ మిశ్రా డైరీ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, సెంట్రల్ యూనియన్ సభ్యులు షఫీ, ఠాగూర్, జ్ఞానేశ్వర్ సింగ్, కోశాధికారి అన్వర్జబీర్ , వైస్ ప్రెసిడెంట్ సాగర్, గౌసుద్దీన్, శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ఆఫీస్ సెక్రటరీ భార్గవ్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీదేవి, ఈసీ మెంబర్ సుజాత, శ్రీకాంత్, భూపాలపల్లి సిటీ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి విజయబాబు, కాళేశ్వరం యూనిట్ సెక్రటరీ అరుణ్ కుమార్, ట్రెజరర్ రఘు, చిట్యాల యూనిట్ సెక్రటరీ ఎం. రమణ కుమార్, కిరణ్ కుమార్, సతీష్, మహేందర్ రెడ్డి, శివకష్ణ, అచ్యుత,చందర్ పాల్గొన్నారు.

కోటగుళ్లను సందర్శించిన నెదర్‌లాండ్ దేశస్తులు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం నెదర్ లాండ్ దేశస్తులు సందర్శించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్న క్రమంలో వరంగల్ వేయి స్తంభాల దేవాలయం రామప్ప, లక్నవరం ప్రాంతాల సందర్శన అనంతరం కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. నెదర్ లాండ్ కు చెందిన లెదర్ వాక్, నితిన లు ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

సమిష్టి నిర్ణయాలకు సహకార సంఘాలు ఎంతో కీలకం

నవతెలంగాణ-రేగొండ

రైతులందరూ అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలకు సాగు విధానాలకు సమిష్టి నిర్ణయాలకు సహకార సంఘాలు ఎంతో కీలకమని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈవో పెద్దపల్లి రాంమ్మూర్తి అన్నారు .శనివారం రోజున రేగొండ ప్రజ్వల్ క్షేత్ర కార్యాలయం నవచైతన్య సహకార సంఘం ఆద్యక్షులు లేంకల రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి రాంమ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ... రైతులు వివిధ పంటల సాగుకు వివిధ సాంకేతిక పరిజ్ఞానం, సమిష్టి నిర్ణయాల కోసం సహకార సంఘం ఎంతో కీలకమని తెలిపార.ఈ సహకార సంఘంలు ఆర్థికంగా బలోపేతం కావడం కొరకై ,మధ్య దళారి వ్యవస్థను రూపుమాపడే కొరకై, సహకారసంఘం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.. ఈ సహకార సంఘం మండలంలోని 2010 సంవత్సరంలో వివిధ గ్రామాల రైతులను సంఘటితం చేసి నవ చైతన్య సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సొసైటీ కార్యక్రమాలు రైతులకు ఎంతో గాను సహాయ సహకారాలు అందిస్తూ, నూతన వ్యవసాయ విధానాలను అమలుపరచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ హెచ్‌ఎం ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి, ప్రజ్వల్ రేగొండ పీయూ మేనేజర్ బత్తిని శ్రీనివాస్ అసోసియేట్ మేనేజర్ అక్కల రమేష్ క్షేత్రసిబ్బంది మరియు నవచైతన్య సహకార సంఘం ఉపాధ్యక్షులు కూతురు ఆదిరెడ్డి ,గూటం లింగారెడ్డి, మోటం మోగిలి, కాడబోయిన రాజు, రాజేందర్, శ్రీనివాస్ ,రమేష్. తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే బాధ్యత తీసుకోవాలని పి ఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల జంగేడు లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు ఫారం 18ను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని రాబోయే శాసనమండలి ఎన్నికలలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలకు మార్గం సుగమనం చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో రాజ్యాంగం ఓటు అనే ఆయుధం ద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవచ్చుని సమస్య తీవ్రతను వ్యక్తపరచడానికి బ్యాలెట్ విధానమే సరైనదని ఆ ప్రక్రియలో సమాజానికి ఉపాధ్యాయులు దిక్సూచిగా ఉండి 2020 నవంబర్ వరకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు, పెన్షనర్లువారందరూ ఈనెల 6వ తేదీలోగా తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యేలాగా చైతన్య పరిచాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాసోషల్ ఫోరం బాధ్యులు పోతర్ల సతీష్, గుగులోత్ రాంధన్, కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జయ వసంత లక్ష్మి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీకటి బతుకులలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కంటి సమస్యలతో బాధపడే వారిని కంటి ఆపరేషన్ల కొరకు సుమారు100 మందిని సొంత ఖర్చులతో ప్రత్యేక రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసి కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి శనివారంఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినమహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ అలాగే ఇంకో 100 మందికి త్వరలోనే చేయిస్తానని ఆయన తెలిపారు అలాగే ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉంటుందని అలాగే నాకు పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం అని నేను చనిపోయే అంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ఆయన అన్నారు ఇంకా ఎవరైనా కంటి సమస్యలతో బాధపడేవారు ఉంటే మా ఫౌండేషన్ ని ఆశ్రయించామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ డివిజన్ ఇంచార్జ్ చెన్నూరు వెంకటయ్య గారు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, బల్ల సంతోష్‌మహేష్, ఆఫ్రోజ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

బొగ్గు పెన్షనర్ల డిమాండ్లను పరిశీలిస్తున్న కేంద్రం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

బొగ్గు పెన్షనర్ల డిమాండ్లను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిశీలనలోకి తీసుకొని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ తో చర్చలు జరిపినట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏబీసీపీఏ అత్యవసర సమావేశం జరిగింది. ఫిబ్రవరి 12న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన గురించి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు చర్చించారని , బొగ్గు పింఛనుదారుల పెన్షన్ పెంపుదల పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అందుకే ఫిబ్రవరి 12న నిర్వహించనున్న నిరసనను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ప్రకటించినట్లు సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గత మూడు నాలుగేళ్లుగా బొగ్గు విశ్రాంత ఉద్యోగులు చేస్తున్న కృషికి ఫలితం దక్కిందని, ఈ సమావేశంలో బొగ్గు పెన్షనర్ దారుల పెన్షన్ పంపుకు ప్రభుత్వ కార్యదర్శి హామీ ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వం కోల్ పెన్షనర్ల డిమాండ్స్ అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నందుకు హర్షం వ్యక్తం చేశారు..ఇందుకు కృషి చేసిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పికె సింగ్ రాథోడ్, బికె. శ్రీవాస్తవ, ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ సీనియర్ జాతీయ నాయకులందరికి కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్, ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు బి.కె శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారని, మార్చి మొదటి వారంలో బిలాస్‌పూర్‌లో నిర్వహించనున్న సదస్సుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్లను కూడా ఆహ్వానిం చనున్నట్టు ఆయన వివరించారు. రానున్న కాలంలో మా డిమాండ్లను ఆమోదించకుంటే మళ్లీనిరసన దీక్షకు దిగుతామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపీపీ పున్నం లక్ష్మి రవి వారు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కానునట్లు, మండలంలోని పలు అభివద్ధి పనులపై సమగ్రంగా చర్చించినట్లు ఆయన తెలిపారు.అలాగే సర్పంచుల పదవీకాలం ముగించడంతో అన్ని గ్రామాల సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. కావున వివిధ గ్రా మాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : మంత్రి సీతక్క

ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు

ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన కార్యాచరణ రూపొందించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రాబోయే వేసవికాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణ పై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారారివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండలస్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు.

ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, లిప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటు న్నా మని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

రాబోయే వేసవి కాలం దష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరా పై దష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు.

గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నేటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారుచేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉ పాధిహామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో చర్య విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానం పై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల్ పల్లిలో త్రాగునీటి లీకేజీలపై సర్వే నిర్వహించి వాటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టామని కలెక్టర్ అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు గురి కాకుండా అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రణాళికాబద్ధంగా చేపడతామని, గ్రామాలలో త్రాగునీటి సరఫరా కాని వార్డులను గుర్తించి, అక్కడికి సైతం నీటి సరఫరా అయ్యే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారికి నూతన పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రత్యేక పారిశుధ్య డ్రైవింగ్ విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం , జడ్పీ సీఈఓ విజయ లక్ష్మి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ 'నులి పురుగుల నిర్మూలన'ను పకడ్బందీగా నిర్వహించాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 12 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలనిఆదేశించారు. జిల్లాలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు ద్వారా మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 19 నాడు మాప్ ఆప్ రోజు ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫెక్టులు ఏమి ఉండవని ప్రజల్లో , తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం , డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.డబ్ల్యూ.ఓ, నాగేశ్వర రావు ,మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ , ప్రోగ్రామ్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయాలి

మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 16న అఖిలభారత స్థాయిలో జరిగే కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ బందును విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధమైన మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ అధ్యక్షుడు ఆకుదారి రమేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో ఎం రామ్ కుమార్ కు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కూడా సమ్మెలో భాగస్వాములు కావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్(1) అనుసరించి ఈ సమ్మె నోటీసు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులందరూ పాల్గొంటున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని,కార్మికుల్ని బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాల న్నారు. అవసరమైన గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని. ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వాలని, అక్రమ తొలగింపులుఅరికట్టాలి. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని, ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు స్వర్ణలత, బక్కమ్మ, సంపూర్ణ,లావణ్య, లక్ష్మీ రజిత, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ కొరకు జాడి రాజయ్య దరఖాస్తు

నవతెలంగాణ-మహాముత్తారం

పెద్దపల్లి ఎంపీ టికెట్ కోరుతూ జాడి రాజయ్య దరఖాస్తు చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు పెద్ద పల్లి పార్లమెంటు ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాడి రాజయ్య నేత టీపీసీసీ గాంధీభవన్లో దరఖాస్తు చేశారు. పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు కోసం 25000 రూపాయలు డిపాజిట్ చేశారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యుడు హనుమంతరావు ని, మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాడిచెర్లలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒక్కరు మృతి - మరొకరి పరిస్థితి విషమం

మృత దేహంతో మైన్ వద్ద బైటాయింపు




నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఎర్రగుంట వద్ద ఘోరమైన రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం మల్లారం గ్రామం నుంచి వస్తున్న ఏఎమ్మార్ కంపెనీ వాటర్ ట్యాంకర్ కు తాడిచెర్ల నుంచి ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అనిపెద్ది సాయి (18) అక్కడికక్కడే మతి చెందగా,తీవ్రంగా గాయపడి విషమంతో ఉన్న జంగ మదుకర్ (20)ను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గురైన యువకులు ఇద్దరు పెద్దతూండ్ల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఏఎమ్మార్ కంపెనీ ఆదుకోవాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు తోపాటు మతుని కుటుంబ సభ్యులు, పెద్దతూండ్ల గ్రామస్తులు కాపురం ఓసిపిలో ఆందోళన, నిరసన,చేపట్టారు.కంపెనీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,సిఐ రంజిత్ రావు,ఎస్ఐ నరేశ్ భారీ బందోబస్తు చేపట్టారు.

5న మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల పరిషత్ నూతన కార్యాలయ భవణంను ఫిబ్రవరి 5 సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఐ.టి. పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని ఎంపీపీ బి. రాణీబాయి రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కన్నారు. ఆదివారం నిర్వహించాల్సిన ప్రారంభోత్సవ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల సోమవారం కు వాయిదా పడిందని, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ బి. రాణీ బాయి రామారావు ఒక ప్రకటనలో పేర్కన్నారు.

కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి


నవతెలంగాణ-చిట్యాల

ప్రతి ఒక్కరూ కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ బాలకష్ణ అన్నారు. శనివారం మండలంలోని నవాబుపేట గ్రామంలోని ప్రపంచ కుష్టు వ్యాధి నివారణపై ఒడితల మెడికల్ ఆఫీసర్ నవత ఆదేశాల మేరకు ఏఎన్ఎం సుమలత ,ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఆవరణలో ప్రజలకు సంపూర్ణ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకష్ణ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంపై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా లేదా అని గమనించాలన్నారు.స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయలత, పంచాయతీ కార్యదర్శి సుచరత, ఆశా వర్కర్లు కమల సరోజన, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు, తీగల బాలకష్ణ, పర్లపల్లి సమ్మయ్య,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు చర్యలు తీసుకోవాలి

న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాం రెడ్డి అన్నారు. ఆరోగ్యకరమైన మంచి అలవాట్లు ఆరోగ్యం పట్ల అవగాహన అనేది కాన్సర్ బారి నుండి కాపాడుతుందని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాన్సర్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ అధ్యక్షత వహించగా జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వ్యాధుల పట్ల, కాన్సర్ పట్ల అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు రోజువారీ జీవితంలో ఎటువంటి వ్యసనాలకు, దురలవాట్లకు అలవాటు పడకుండా తమయొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, మనిషి శరీరంలో ఏ భాగం లోనైనా కాన్సర్ వ్యాపించే అవకాశం ఉంటుందని, ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యం అందుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో న్యాయ సహాయాన్ని అందించడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జియాన్ డాక్టర్ శ్రీదేవి, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పగడాల ఆనందరావు , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మెరుగు రవీందర్ , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేష్ , న్యాయవాది సురేందర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వొనపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 367 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 3వరోజు శనివారం 362 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ కేటగిరిలో ఉదయం 369 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 7గురు విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఒకేషనల్ పరీక్షలకు 537 మంది విద్యార్థులకు గాను 471 మంది హాజరు కాగా 66 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆ ప్రకటనలో వివరించారు. మధ్యాహ్నం పరీక్షలకు జనరల్ కేటగిరిలో 340 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 331 మంది హాజరై 9 మంది గైరాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 502 మంది విద్యార్థులకు 447 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రాక్టికల్స్ పరీక్షల కేంద్రాలను ఆయన సందర్శించినట్లు తెలిపారు.

సైకాలజిస్ట్‌ల సేవలు అభినందనీయం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



సైకాలజిస్టుల సేవలు అభినందనీయమని, ఆత్మహత్యల నివారణ, మానసిక సమస్యల ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో కౌన్సిలింగ్ ఇస్తున్న సైకాలజిస్టులు తమ సేవలను విస్తృతపరచాలని మంత్రి సీతక్క సూచించారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ములుగు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలు, క్యాలెండర్లను మంత్రి సీతక్క శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టీపీఏ) రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి రామచంద్రం, ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, మురళీధర్ రావు, ములుగు జిల్లా కన్వీనర్ కంచు అపర్ణ ప్రభాకర్, వరంగల్ జిల్లా కార్యదర్శి బొజ్జ సురేశ్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మియాపురం శివుడు, మోత్కూరి తేజ, టీపీఏ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి : డీఈవో

నవతెలంగాణ-జనగామ



విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా బీఈడీ కాలేజ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు జెవివి జనగామ జిల్లా అధ్యక్షులు మర్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాము మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగటానికి, తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబరాలను జనవిజ్ఞాన వేదిక రాష్ట్రంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తున్నదన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల స్థాయి, మండల స్థాయిలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నామని దానిలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష ఒకటని చెప్పారు. ఫిబ్రవరి 9,10,11 తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు జనగామ జిల్లా వేదిక కానుందని తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు చెందిన విద్యార్థులు బక్క నరేందర్, మాచర్ల శ్రీజ, రోడ్డ సాంబరాజు, ప్రభుత్వ తెలుగు మాధ్యమం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళ్లెంకు చెందిన బోయిని నవ్యలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే ప్రైవేటు ఆంగ్ల మాధ్యమం నుండి సెయింట్ ఆన్స్ మరియాపురంకు ఎం.సత్యవర్ధన్ రెడ్డి, పోగుల సాత్విక్, ముక్కెర శివతేజ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, డిసిఇబి సెక్రెటరీ జి.చంద్రబాను, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రెడ్డి, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రవీందర్, కోశాధికారి లక్ష్మణ్ జీ, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ రావు, రాసాల బాలరాజు, చంద్రశేఖరరావు, నర్సింహారావు, శోభన్‌రెడ్డి, శ్రీనివాసచారి, ఉమా రాణి, శోభన్, గోపాల కృష్ణ, శ్రీనివాస్, ఖాసీం, నాగరాజు, విజయ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

టిఆర్వికేఎస్ డివిజన్ కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ మహేందర్ డివిజన్ సీనియర్ అసిస్టెంట్‌ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు. అనునిత్యం కార్మికుల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం పని చేయడంతోనే సంఘం ముందంజలో ఉందని తెలిపారు. తద్వారా అనేకమంది కార్మికులు సంఘంలో పని చేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఇటీవల కాలంలో ఎన్నుకున్నామన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామన్నారు.

కష్టపడి చదివి మంచి పేరు సాధించుకోవాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మంచి పేరు సాధించుకోవాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని సోమవరపుకుంట తండకు చెందిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి అభిమానుడు జాటోత్ వెంకన్న ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారు 75 మంది పేద విద్యార్థులకు ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో పాఠశాలలో మైనార్టీ పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలలోని రూమ్‌లకు దోమలు వెళ్లకుండా జాలీలను ఏర్పాటు చేస్తామన్నారు. మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్లు అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.వనజ, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, కౌన్సిలర్ నర్సూటి గజానంద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలగం శ్రీనివాస్, పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య, జీనత్ కౌసర్ కళాశాల కోఆర్డినేటర్ స్నేహలత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం : ఝాన్సీ రెడ్డి



జన్మదినం సందర్భంగా అన్నదానం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోడలు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, అనాథ మైనార్టీ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు బిజ్జాల వరప్రసాద్, చిన్నాల కిషన్ యాదవ్, తూనం శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 113 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌తో పాటు పరీక్ష సామాగ్రిని ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తండ్రి మామిడాల తిరుపతిరెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, ధరావత్ సోమన్న, కందాడి అశోక్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాకతో నియోజకవర్గం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, ముత్యాల పూర్ణచందర్, అనపురం శ్రీనివాస్ గౌడ్, బానోత్ వెంకన్న, వేముల వెంకన్న, బానోత్ సీతారాం నాయక్, ఓరుగంటి సతీష్, అనపురం వినోద్ గౌడ్, బానోత్ గోపాల్ నాయక్, చిలుక సంపత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



నోపా నూతన క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 2024 నోపా క్యాలెండర్ మండల అధ్యక్షులు లింగాల నేతాజీ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, నోపా కోశాధికారి జంపాల యాకయ్య, ఉపాధ్యక్ష జంపాల విక్రం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పట్టణాధ్యక్షులు జంపాల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడిపల్లి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులు నాగవల్లి లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య, లింగాల సుధాకర్, మడిపల్లి నాగేష్, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గానికి వీడ్కోలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయితీ పాలకవర్గానికి శనివారం వీడ్కోలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో గ్రామ ప్రజలను కాపాడుకోవడానికి అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దారావతు రవి, పంచాయతీ కార్యదర్శి సుమన్, కారోబార్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమా, సీసీ రేణుక, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
- వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు పదవీ కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత,హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను, యువతను, మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ విధి నిర్వహణ, విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంభందిత అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేక అధికారులుగా గ్రామాలలో బాధ్యతలు తీసుకున్న అధికారుల నివేదిక సమర్పించాలని మండల పంచాయతి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను గ్రామాలలో మహిళలు, యువత ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పకడ్బందీగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని, అవసరమైన చోట నీటి సరఫరా పనులు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయితీ రాజ్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని నాగ పద్మజ, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ అభివృద్ధికి 100 కోట్ల కేటాయింపు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులుగా బాధ్యతలు చేపట్టిన దనసరి అనసూయ సీతక్క మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ మొదటి సంతకం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడి టీచర్లు ఆమె క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ ప్రేమలత, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కె.సరోజన, సమ్మక్క,పద్మరాణి, మోక్ష రాణి, భాగ్యలక్ష్మి, ప్రేమకుమారి,సడాలు, భిక్షవతి,సరిత, రమ, బేబీ, దేవమ్మ, సత్య, కృష్ణ కుమారి తదితరులు 100 మంది పాల్గొన్నారు.

అవుట్సోర్సింగ్ ఉద్యోగుల వినతి

జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మంత్రి దానసరి అనసూయ సీతక్కకి తమ సమస్యలను పరిష్కరించడం అలాగే ఉద్యోగ భద్రత కావాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వినతి పత్రం అందించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ యాదవ్, అలాగే ములుగు జిల్లా అధ్యక్షుడు కొయ్యడి విజేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాంపల్లి రాకేష్, జనరల్ సెక్రెటరీ ఏ.అశోక్, ఇ.రాజు, ఏ.రాహుల్, ఇ.సంతోష్, ఏ.నరేష్, ఎండి తహేర్ అలీ, లక్ష్మణ్, లెనిన్ రెడ్డి, కె.కర్ణాకర్ పాల్గొన్నారు.

మేడారంలో ముందస్తు మొక్కులు



- వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర మేడారం మహా జాతర. శనివారం నాడు భక్తజనం జన సంద్రంలాగా మారింది. సందర్శకులు మొదట జంపన్న వాగు వద్దకు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకొని సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీర సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఎండోమెంట్ డీఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో సందర్శకులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. సాంప్రదాయాల ప్రకారం దర్శనానికి వచ్చిన సందర్శకులకు ప్రముఖులకు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికి, అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్పక్క దంపతులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరపనేని నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ గూడూరు మైపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఎనగంటి నరేష్‌లతో కలిసి సకుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారు. మల్టీజోన్ 2 ఐజి డాక్టర్ తరుణ్ జోషితో ములుగు జిల్లా ఎస్పీ శబరిస్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, మిగతా జిల్లాల ఎస్పీలు దర్శించుకున్నారు. వీరికి పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధమైన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క పూజారి సిద్ధబోయిన రానా రమేష్ డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజులు ఇష్టమైన పసుపు కుంకుమ చీర సమర్పించి ప్రత్యేకముక్కులు చెల్లించారు.

ములుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

మేడారం జాతరలో జిల్లా ఎస్పీ శబరీష్ పోలీస్ శాఖ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలకు ట్రాఫిక్ జామ్ కాకుండా మేడారం జాతర ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. జనసందోహం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ బలగాలు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మేనేజర్ శ్రీధర్, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, కౌన్సిలర్లు మరినేను వెంకన్న, డోలాగర్ స్వాతి శంకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెపా జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టంలోని మార్కెట్ రోడ్, డీసీసీ బ్యాంకు దగ్గరలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం ఉంటుదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుండి శ్రీనివాస్, దుండి అశోక్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ డివిజన్ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ మండలాల కమిటీలు వేయడం జరుగుతుందని జిల్లా బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కసువు వెంకట రమణ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులతో పాటు ముదిరాజ్ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హోటల్ పరిశ్రమలో ఫుడ్, బేవరేజెస్ సర్వీస్ చేసిన అనుభవం ఉండి పాస్‌పోర్ట్ ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ హైదరాబాద్ వారి ద్వారా జపాన్‌లో నెలకు 1 నుండి 1.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలున్నాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారు ఆర్‌డిఎస్‌వి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 22 నుండి 27 సంవత్సరాల వయసు ఉండి అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 5న సోమవారం ఉదయం 10.00 గంటలకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ నందు జరిగే ఎంపిక ప్రక్రియకు తమ లేటెస్ట్ రెజ్యుం, సంబంధిత డాక్యుమెంట్లతో హాజరు కావాలని తెలిపారు. జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపువృత్తి పరమైన నైపుణ్యాలు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అందించబడునని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు హెచ్‌ఆర్ మేనేజర్ 8125251408లో సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ పేదల పక్షం : తుమ్మూరి రాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

ఆపన్నులకు ఆదుకుని పేదల పక్షం నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రారెడ్డి అన్నారు. గురువారం రాత్రి అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి తీవ్రంగా నష్ట పోయిన మోదుగు రాములు కుటుంబాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొట్రు సమ్మయ్య ఆధ్వర్యంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాములుకు 14,500 రూపాయలు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ మండలాధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, తుమ్మల ముఖర్జీ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, విరరెడ్డి,చెంచ్చయ్య, గంగేర్ల రాజరాత్నమ్, ముక్కెర నర్సయ్య, విరవల్లి సుధాకర్, పైయ్యావుల బాబారావ్, అల్లాపాటి శ్రీను, ఎం.నరేందర్, సత్యనారాయణ రెడ్డి, చదలువడ నర్సయ్య, మోర్తల భాస్కర్ రెడ్డి, మలిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొమరం నర్సయ్య టీచర్ తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని వెంకంపాడు గ్రామం మాజీ ఉప సర్పంచ్ తప్పెట్ల రామలింగం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి రామలింగం నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రాజు, పాక, బొమ్మనపల్లి రమేష్, తప్పెట్ల మహేష్, తప్పెట్ల సురేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆలేరు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నెల్లికుదురు

కొరివి మండలంలోని బలపాల గ్రామంలో నిర్వహించిన రగ్బీ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి బి.సాయి చరణ్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆలేరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్, టీఈటి కిషన్ తెలిపారు. శనివారం ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థి సాయిచరణ్ ఆ పాఠశాల బృందం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొరివి మండలంలోని బలపాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రగ్బీ సబ్ జూనియర్ పోటీల్లో సాయి చరణ్ జిల్లాస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాబోయే రెండు రోజులలో రాష్ట్రస్థాయి పోటీలు భోనగిరి యాదాద్రి జిల్లాలో జరగబోతున్నాయని ఆ పోటీలో సాయి చరణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మహేశ్వరి నరసయ్య జబ్బర్, ఉపాధ్యాయ బృందం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు మంజూరు చేయాలి : సమ్మయ్య

నవతెలంగాణ-మంగపేట



గత ప్రభుత్వం అర్హులుగా గుర్తించి ప్రకటించిన దళిత బంధు జాబితాలోని లబ్ధిదారులకు దళిత బంధు నిధులను మంజూరు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమళ్ళ సమ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళిత బంధు పథకానికి ఎంపికై ఇప్పటి వరకు నిధులు మంజూరు కానీ లబ్ది దారులు ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్షకు తెలంగాణ మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమళ్ల సమ్మయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుములు లక్ష్మీనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మద్దతును ప్రకటించారు. సాయంత్రం వరకు నిరాహార దీక్షను కొన సాగించిన దళితబంధు సాధన సమితి సభ్యులు నిమ్మరసం సేవించి దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో కర్రి శ్యామ్ బాబు, జానపట్ల జయరాజ్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం



మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మూసిఉన్న ఆధార్ కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ బైరీ వీరస్వామి పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు తక్కువ ఉండడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతుండడంతో ఈ ఆధార్ నమోదు కేంద్రంను పునర్ ప్రారంభించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, యేసుపాదం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌కు పరామర్శ




రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ ఇషాక్ కుటుంబాన్ని శనివారం జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ఇషాక్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాతల సహకారంతో నగదు, పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యాక్షులు పుల్లంశెట్టి అజయ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, కార్యదర్శి ఆత్మకురి సతీశ్, కోశాధికారి ముప్పారపు రాజు, కొండపర్తి నగేష్, మీడియా ఇంచార్జ్ కర్రి రామ్మోహన్ శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, దివాకర్‌రెడ్డి, పాత్రికేయులు సాంబశివరావు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికాకూడదు : హెచ్‌ఎం

నవతెలంగాణ-తొర్రూరు

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని ప్రధానోపాధ్యాయులు వక్త యాకయ్య అన్నారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన జరిగిన మోటివేషన్ స్పీచ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరంతర కృషి పట్టుదల దీక్షతో భయాన్ని వదిలేసి మంచి మార్కులు తెచ్చుకోవడానికి ఇష్టపడి చదవాలని, ఉత్తమ ప్రవర్తనతో సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులు తమలోని శక్తిని గుర్తించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి మార్గంలో పయనించాలని మార్కుల కొరకు కాకుండా విజ్ఞాన సంపాదన ధ్యేయంగా చదవాలన్నారు.



నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి : హెచ్‌ఎం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రాథమిక దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలని తొర్రూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా టీ.వర్ష, డీఈవోగా వెంకట వరప్రసాద్ వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, చంద్రమౌళి, యాకస్వామి, శ్రీనివాస్, లింగమూర్తి, వీరేశం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన శివకుమార్



బచ్చన్నపేట : బచ్చన్నపేట మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కోడూరు శివకుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కలిశారు. కొన్నే గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఉండాలని అలాగే త్వరలో నూతన జిమ్ము ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు సిద్ధారెడ్డి, వేముల లక్ష్మణ్ గౌడ్, రామాంజనేయులు, శ్రీనివాస్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా

కాంగ్రెస్‌లో చేరతారనే సమాచారం...?



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్‌కి మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లో తనకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపీ సీటు విషయంలో తనపై నిర్లక్ష్య ధోరణితో బీఆర్ఎస్ అధిష్టానం ఉన్నందు వల్లే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్‌కు రాజీనామా లేఖను పంపినట్లు ప్రకటించారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపాదస మున్షీని, మంత్రి శ్రీనివాస రెడ్డిని కలిశారు. కాగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరే యోచనలో ఉన్నట్లు సంబధిత వర్గాల ద్వారా స్పష్టమవుతోంది.

బాధ్యతగా పన్నులు చెల్లించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యతగా ఇంటి, నల్ల పన్నులను చెల్లించాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అన్నారు. శనివారం, పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటి, నల్లా, ఇతర పన్నులపై మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో 32 శాతం పన్నులు వసూలయ్యాయన్నారు. ట్రేడ్ లైసెన్స్ పై వ్యాపారులకు అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో తోడ్పాటునందించాలని పిలుపు నిచ్చారు. వ్యాపారస్తులు ఉత్తమ నిబంధనలకు లోబడి ట్రేడ్ లైసెన్సులు పొందాలన్నారు. ఎప్పటికప్పుడు పన్నులను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, కౌన్సలర్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



16న సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

ఫిబ్రవరి 16న కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయంలో డిపిఓ రంగాచారికి గ్రామ పంచాయతీ ఉద్యో కార్మికులు సమ్మెలో ఫిబ్రవరి 16న పాల్గొంటున్నారని తెలియజేస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటానికి సిద్ధమైందన్నారు.గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు నెలకు రూ. 26,000 ఇవ్వాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆరు మాసాల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా రూ.10 లక్షలు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఫిబ్రవరి16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో జనగామ జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, యూనియన్ నేతలు బసవ రామచంద్రం, ఏ.వెంకటరెడ్డి, గుర్రం లాజర్, జి.ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా నేత, పాలకుర్తి విజేత ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పాలకుర్తిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్‌ఎస్వి రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల సంధ్యారాణితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 15ఏళ్లుగా ప్రజలు అనగదొక్కబడ్డారని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు హరీష్, యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలత నాగన్న, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదిపాక భాస్కర్, గూడూరు గ్రామాధ్యక్షులు బెల్లి దేవేందర్ యాదవ్, శాతాపురం గ్రామాధ్యక్షుడు కసిరబోయిన కృష్ణమూర్తి యాదవ్, సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న, బొందుగుల కొండయ్య యాదవ్, పసులాది యాకయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముత్తారంలో తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు నలమాస రమేష్ గౌడ్, ఈరవెన్నులో బిర్రు సోమేశ్వర్, దుబ్బతండా, ఎస్సి కేవులతండాలో గుగులోతు యాదలక్ష్మి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముత్తారం పాఠశాలలో రమేష్ విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

కొడకండ్ల : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండలాధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి పండ్లు, మిఠాయిలు పంచారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ ఆధ్వర్యంలో సీతారాంపురం అనాథవృద్ధ శరణాలయంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు సురేష్ బాబు, సురంజన్ రెడ్డి, రాంచంద్రు నాయక్, ఓడపల్లి రవీందర్, నాగరాజు, నరేందర్, మాసంపెళ్లి మహేందర్, పులిపంపుల భాస్కర్, పులిపంపుల సురేష్, శ్రీనివాస్, బట్ట యాదగిరి, బట్ట అబ్బయ్య, గొడిషాల శ్రీనివాస్, యూత్ విభాగం నాయకులు కొంగరి ఉమేష్, చింత శ్రీకాంత్,చి ంత నిఖిల్, జిలకర కిషన్, సాయి, పూర్ణచందర్ పాల్గొన్నారు.

సేవలో లభించే సంతృప్తి వెలకట్టలేము

నవతెలంగాణ-రఘునాథపల్లి

సమాజంలోని అవసరార్తుల కు అవసర సమయంలో ఆదుకోవడంలో లభించే సంతృప్తి వెలకట్ట లేమని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. లయన్స్ క్లబ్ ఖిలాశాపుర్, జనగామ ఆబాద్ సంయుక్తంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్‌క్లబ్‌కు చెందిన పూర్వ అధ్యక్షుడు పబ్బా చంద్రశేఖర్ సౌజన్యంతో 125 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్‌లు వితరణ చేశారు. ఖిలాశాపూర్ అధ్యక్షుడు డాక్టర్ కుమార్ అధ్యక్షత వహించగా హెచ్ఎం భగవాన్ రెడ్డి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ క్రిష్ణ జీవన్ బజాజ్, కార్యదర్శి సురిగల భిక్షపతి, సురేశ్ కుమార్, డాక్టర్ రమేశ్, నాసగోని పరశురాములు, రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

- బమ్మెర పోతన భాగవతాన్ని నేటి తరాలకు తెలియచేయాలి
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాసరావు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాలు పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాస రావు అన్నారు. శనివారం పాలకుర్తి, బమ్మెర గ్రామాలలో పర్యటించి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బమ్మెర పోతన సమాధిని సందర్శించారు. బమ్మెర గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ సెల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా అగ్రి లీగల్ ఎయిడ్ సెల్‌ను తెలంగాణ హైకోర్టు ద్వారా పాలకుర్తి మండలంలో స్థాపించడం చాలా గర్వకారణమన్నారు. పాడి, భూ సమస్యల గురించి, రైతులకు ప్రతి చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఈ సెల్ ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు భూమి చట్టాల గురించి, వారి సమస్యల గురించి ఈ సెల్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. బమ్మెర పోతన రచించిన భాగవతాన్ని నేటి తరానికి దానివిశిష్టతను తెలియజేయాలన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డీ. రవీందర్ శర్మ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సీ.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఈ.సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.బిక్షపతి, ఎం.స్టీవెన్, స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ రామ్ మూర్తి, గ్రామస్తులు రావా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, మాడరాజు యాకయ్య, డి. శంకరయ్య న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీలు...

జనగామ : తెలంగాణ హైకోర్టు జడ్జీ, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాస రావుకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య డిజిపి సీతారాములు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శనివారం ఆర్ అండ్ బీ అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి



జిల్లా పరిస్థితులను గురించి చర్చించారు.

జనగామ కోర్టును సందర్శన...

జిల్లా పర్యటనలో భాగంగా హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్ రావు జనగామ జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టులోని బార్ కౌన్సిల్ హాల్లో న్యాయవాదులతో మాట్లాడారు. న్యాయవాదులు చెప్పిన పలు సమస్యలను విని వాటి పరిష్కారానికి హైకోర్టు పాలన విభాగం దృష్టికి తీసుకు వెళ్తారని సానుకూలంగా స్పందించారు. జిల్లా కోర్టుకు వచ్చిన జస్టిస్ శ్రీనివాసరావుతో పాటు జనగామ జిల్లా జడ్జి రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి శ.విక్రమ్మి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సుచరితలను బార్ అసోసియేషన్ తరపున బార్ అసోసియేషన్ హాల్‌కు ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి సాదరంగా స్వాగతం పలికారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు జిల్లా కోర్టులను పాలు సమస్యలను జస్టిస్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కోర్టులో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక హాల్ కేటాయించాలని, అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారుల గురించి క్యాంటీన్, జిరాక్స్ మిషన్ ఏర్పాటు చేసుకోవడానికి బార్ అసోసియేషన్‌కు పర్మిషన్ ఇవ్వాలని కోరారు. అదనపు జిల్లా కోర్టు, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు జనగామలో విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కోర్టు పైకి వెళ్ళడానికి క్లైంట్స్‌కు లిఫ్ట్ఏర్పాటు, సబ్ జైల్‌ను చంపక్ హిల్స్‌కు తరలించి నూతన జిల్లా కోర్టును ఇదే కోర్టు అవరణలో నిర్మించాలని వివరించారు. వారు సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై హై కోర్టు కమిటీలో పెడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ ఉప్పలయ్య, జాయింట్ సెక్రెటరీ జమాల్ షరీఫ్, ట్రెజరర్ రవి, లైబ్రరీ సెక్రెటరీ రాజశేఖర్, మహిళా సెక్రటరీ బిర్రు స్వప్న, న్యాయవా దులు ప్రసాద్‌రావు, జాన్ రెడ్డి రవీందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి పానుగంటి శ్రీనివాస్, నాగరాజు శర్మ, లక్ష్మణ స్వామి, శ్రీ రామ్ శ్రీనివాస్, సత్తయ్య, గాజుల రవీందర్, ఏజి పి.రాంగోపాల్, జిల్లా కోర్టు పీపీలు అనగందుల బిక్షపతి, స్టీవెన్, సబ్ కోర్ట్ పిపి శ్రీదేవి, డిఫెన్స్ కౌన్సిల్ చైర్మన్ మంచాల రవీందర్, జోత్స్న రాగల్ల శ్రీహరి, ఆకుల శ్రీనివాస్, పెండ్లి అశోక్ రెడ్డి, సునీత రెడ్డి, కవిత, పద్మా రెడ్డి, దేవర, గుమస్తాలు పుస్కూరి రఘు, కాజా పాషా, పోచయ్య, కిషన్, నరేష్, బాలస్వామి, మధు, అశోక్ పాల్గొన్నారు.

దళిత బంధు సమస్యను పరిష్కరించాలి

- తమ్ముడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చొరవ తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-జనగామ

దళిత బంధు విషయంలో డబ్బులు వసూలు చేశారని వచ్చిన సమస్యను జనగామ ఎమ్మెల్యే తమ్ముడు పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. దళిత బంధు పథకం ఇప్పిస్తానని చెప్పి దళితుల వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపిస్తూ శుక్రవారం హనుమంతపూర్‌లోని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫామ్ హౌస్ వద్ద బాధితులు ఆందోళన చేశారు.బాధితుల వద్ద డబ్బులు వసూలు విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ శనివారం జిల్లా కేంద్రంలోని ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండాఅర్హులైన కొందరికి దళిత బంధు ఫలాలు అందాయన్నారు. మద్దూరు మండలానికి చెందిన బద్ది పడగ కృష్ణారెడ్డి కొందరిని వెంటనే వచ్చి ఫామ్ హౌస్ వద్ద ఆందోళన చేయడం అవివేకం అన్నారు. తమకు ఆ డబ్బులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వాస్తవంగా బాధితుల వద్ద డబ్బులు వసూలు చేస్తే ఎవరో గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ విషయంలో తమ్ముడు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేకుంటే పార్టీ పరువు బజారున పడుతుందన్నారు. కొందరు కావాలనే తమపై బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారన్నారు. తాను టిఆర్ఎస్ జనగామ టికెట్‌ను అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు మనస్ఫూర్తిగా వదిలేశానన్నారు. అప్పటి నుండి నేటి వరకు పార్టీ ఆదేశాలు పాటిస్తూనే ఉన్నానన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే తమ్ముడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ విషయంలో కల్పించుకొని వాస్తవంగా డబ్బులు వసూలు చేస్తే వారి నుండి కట్టించి పార్టీ పదవి పరువు కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. సిద్ధిలింగం, టిఆర్ఎస్ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధికి రెండెకరాల భూదానం

- అభినందించిన శాశన సభ మండలి వైస్ చైర్మన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-జనగామ

గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం తమ సొంత పట్టా రెండు ఎకరాల భూమిని గ్రామం కోసం ఇచ్చి ఆగ్రామ మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నరసయ్య మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కీర్తి నరసయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు అభినందించారు. జనగామ మండలం వెంకిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య తండ్రి కీర్తి వెంకట్రామయ్య-రుక్కమ్మ జ్ఞాపకార్థంగా, కీర్తి వెంకట్రామయ్య-రుక్కమ్మ జ్ఞాపకార్తంగా రూ. కోటి విలువైన భూమిని గ్రామ అభివృద్ధి కొరకు భూదానాన్ని చేశారు.ఈ సందర్భంగా శనివారం వెంకిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా బండ ప్రకాష్, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు ముఖ్యఅతిథితుల చేతుల మీదుగా సంబంధిత భూ పత్రాలను గ్రామపంచాయతీకి అంకితం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని గ్రామ ప్రజలకు అందజేయడం కీర్తి లక్ష్మీనరసయ్య ఆదర్శనీయుడని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. ఈ భూమిలో ప్రభుత్వ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. అందుకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. గ్రామం కోసం కోట్ల విలువ చేసే రెండు ఎకరాల భూమిని ఇచ్చి కీర్తి లక్ష్మీ నరసయ్య గొప్ప మనసును చాటుకున్నాడని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు.కీర్తి లక్ష్మీ నరసయ్య కుటుంబ సభ్యులను అభినందించి గ్రామాభివృద్ధి ఎమ్మెల్సీ నిధులను కేటాయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి లక్ష్మీనరసయ్య కుటుంబ సభ్యులు కీర్తి వీరేందర్ ముదిరాజ్, కీర్తి వెంకటేష్ ముదిరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చింతలకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కథనం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని చింతలకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి రాత్రికి రాత్రే హిటాచి, జెసిబిల సహాయంతో పెద్దపెద్ద ట్రక్కుల ద్వారా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. చెరువు కట్టను అక్రమంగా తొలగించి చెరువులోని మట్టిని హిటాచి జెసిబిల సహాయంతో తోడి ఆ మట్టిని స్థానికంగా నిర్వహిస్తున్న ఒక ఇటుకబట్టికి తరలించినట్లు తెలిసింది.చెరువులోని మట్టి వ్యవసాయదారులకు ఉపయోగపడుతుందని వ్యవసాయదారులకు ఉపయోగపడే మట్టిని ఇటుక బట్టి యజమానికి అక్రమంగా తోడిపెట్టడంతో సహకరించిన హిటాచి, జెసిబి, యజమానులపై చర్యలు తీసుకోవాలని 29/01/24 రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ పోలీసులు పట్టుకోకపోవడంతో వారికి సహకరించారని అభియోగం స్పష్టంగా కనబడుతుంది. అలాగే రెవెన్యూ అధికారులు సైతం వారికి సహకరించినట్లు తెలుస్తుంది. నాలుగు రోజులైనా పట్టించుకోకపోవడంతో ఆయకట్టులోని రైతులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అటుగా వెళుతున్న 'నవతెలంగాణ' విలేకరికి తెలపడంతో ఇట్టి విషయం బహిర్గతమైంది ఇప్పటికైనా అక్రమంగా మట్టిని తోడిన ఇటుకబట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.





నాలుగు రోజులైనా ఇక్కడికి వచ్చిన నాధుడు లేడు : ఏనుగుల ఆగయ్య

మేము గత నాలుగు రోజుల క్రితం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఇప్పటికీ ఇక్కడికి వచ్చి పరిశీలించిన నాధుడే లేడని ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ప్రాథమిక తరగతుల్లో ప్రతిభ చూపించాలి : డిఇఓ కె.రాము

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థులు ప్రాథమిక తరగతుల్లో ప్రతిభ చూపించినప్పుడే ఉన్నత తరగతుల్లో రాణించగలుగుతారని జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము అన్నారు. శనివారం జనగామ మండలం పసరమడ్ల ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల్లో 1వ నుండి 5వ తరగతుల వరకు చదువుతున్న విద్యార్థుల ఎఫ్ ఎల్ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మండల నోడల్ అధికారి రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఇఓ ముఖ్యఅతిథిగా



హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి లోనే తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలని, చదవడం రాయడంలో ఉత్తమ ప్రతిభ చూపించాలని, గణితంలో అంకెలను గుర్తించే చతుర్విధ ప్రక్రియలో పట్టు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 11 అంశాలలో పోటీలు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కథలు చెప్పుట, చదవడం, చిత్రలేఖనం, గ్రూప్ డాన్స్, గణితంలో క్విజ్ తదితరాంశాల్లో విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భగవాన్, ఏఎంవో శ్రీనివాస్, ఎంపీపీ మేకల కళింగరాజు, ఎంపీఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మేడారం జాతర నిర్వహణకు ఎస్పీ శబరిష్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్

- ముఖ్యాతిథిగా మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి
- సిబ్బందికి జాతర మార్గదర్శకాలను జారీ చేసిన అధికారులు

నవతెలంగాణ-ములుగు

సమ్మక్క సారక్క మేడారం జాతరకు కోట్లలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా సాగేలా శనివారం మేడారంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పోలీస్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి మాట్లాడుతూ గత జాతరలో ట్రాఫిక్ విభాగనికి ఇంచార్జ్‌గా పనిచేసిన అనుభవం ఉందని, జాతరలో ముఖ్యమైన విభాగం ట్రాఫిక్ నిర్వహణ మాత్రమేనని, పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో రూట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతీ ఒక్క పోలీస్ ఓపికతో ప్రేమతో స్పందించాలని సానుకూలంగా స్పందించాలని పస్రా నుండి మేడారం వరకు ఎక్కడ కూడా వాహనాల రద్దీ ఏర్పడకూడదన్నారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఉన్నత అధికారులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జాతర పనులపై స్పష్టమైన వివరణను అందించారు. ఇందులో భాగంగా రిసెప్షన్ డ్యూటీస్, ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రూట్ మొబైల్ పార్టీస్, ప్రతి 4 కిలోమీటర్లకు పోలీస్ ఔటుపోస్ట్, సైన్ బోర్డ్స్, రద్దీ విఐపి, వివీఐపీ భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, మీడియా, విఐపి పాసులు వంటి అంశాలపై సిబ్బందికి మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఐజి నోడల్ అధికారులతో వివిధ పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి తగు సూచనలను అందించి ఎవరికి కేటాయించాబడిన సెక్టర్స్ ని వాళ్ళు భౌతికంగా సందర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, సిరిసిల్ల డిసిపి సుదీర్ కేకన్, ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్తలతో పాటు ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



జాతరకు 105 కోట్లు : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

జాతరకు భక్తుల సౌకర్యార్థం సకలసౌకర్యాలు కల్పించడానికి 105 కోట్ల ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సీతక్క తెలిపారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని మాల్యలలోని సమ్మక్క, కొండాయి గ్రామంలోని గోవింద రాజుల, నాగులమ్మ దేవాలయాలను శనివారం మంత్రి పర్యటించి దర్శించుకున్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ కోటి మందికి పైగా భక్తులు వచ్చే జన జాతరకు ప్రభుత్వం 105 కోట్ల రూపాయిలు కేటాయించి సలక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. మేడారం జాతరకు వచ్చే రహదారుల పనుల దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. కొండాయి నుంచి ఊరాట్టం వచ్చే రహదారి విషయంపై అటవీ అధికారుల అనుమతి కొరకు మంత్రి కొండా సురేఖతో చర్చించి తొందరలోనే అటవీ ఉన్నత అధికారులతో మాట్లాడి రహదారి పూర్తి చేస్తామన్నారు. జాతర పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో కొండాయి మల్యాల దొడ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి. ఇక్కడి గ్రామాలను జాతర అనంతరం వరద ముంపు ప్రాంతాలను వేరే ప్రాంతాలకు తరలించడమా..? గ్రామ చుట్టూ వరద రాకుండా కరకట్ట నిర్మించాలా..? విషయం పై ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి నివేదిక తెప్పించి ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహుని సేవలో పంచాయతీ రాజ్ డైరెక్టర్

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి తెలంగాణ పంచాయతీరాజ్ రాజ్ డైరెక్టర్ హనుమంత రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మల్లూరు ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ పూజారులు రాజశేఖర శర్మ రినోవేషన్ కమిటి చైర్మన్ నూతులకంటి ముకుందంలు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి గర్భాలయంలో పూజలు చేశారు. ఆలయ వేశేషాలు,స్థలపురాణం వివరించి స్వామి వారి శేషవస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఎల్పిఓ స్వరూపరాణి, ఇంఛార్జి ఎంపీడీవో ఆలేటీ సుదర్శన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com

చలివాగు క్రాస్ వద్ద చేతిపంపుకు మరమ్మతు చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని చలివాగు క్రాస్ స్టేజీ వద్ద ఉన్న చేతి పంపు గత సంవత్సరం నుండి మరమ్మతులు నోచుకోక ప్రజలకు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమైన పండుగ అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర భక్తుల అవసరం కోసం ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం వెంటనే ఈ చేతి పంపును రిపేరు చేయించి భక్తులకు నీటి సమస్య లేకుండా చేయగలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని భక్తులు తో పాటు గౌడ సంఘం మాజీ సొసైటీ అధ్యక్షులు తడక రాజమౌళి, సాంబయ్య ,అశోక్ తాటికొండ ప్రభాకర్, తాటికొండ శోభన్ వేడుకుంటున్నారు.

నిరుపయోగంగా మారిన సులభ్ కాంప్లెక్స్ పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కమలాపూర్

సురభ్ కాంప్లెక్స్ పైన అధికారుల నిర్లక్ష్యం లక్షలు వెచ్చించి నిర్మాణం చేసిన నిరుపయోగంగా మారిన వైనం పట్టించుకోని అధికారులు ప్రయాణికులకు శాపంగా మారిన వైనం. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లు ఉంది. నిత్యం వందలాదిమంది ఇతర గ్రామాల నుండి ప్రయాణికులు వస్తు ఇతర గ్రామాలకు వెళుతూ ఉంటారు. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్టు కమలాపూర్ మండల కేంద్రం అనేక విధాలుగా అభివద్ధి చెందిన ప్రయాణికులకు అందుబాటులోకి సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి కొన్ని సంవత్సరాల అవుతున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల సులభ కాంప్లెక్స్ నిరుపయోగంగా మారింది. గత కొన్ని సంవత్సరాల క్రితం సుమారు 20 లక్షలతో సులుభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసిన అధికారులు మాత్రం ప్రజలకు అందుబాటులోకి తేవడంలో విఫలమయ్యారని పలువురు చర్చించుకుంటున్నారు. దూర ప్రాంతాల నుండి ప్రయాణికులు వచ్చిన కనీసం ఇక్కడ మూత్రశాలలు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్ని లక్షలతో నిర్మాణం చేపట్టి సులభ్ కాంప్లెక్స్ పర్యవేక్షణలో అధికారులు విఫలం కావడం పట్ల ప్రజలు స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. కమలాపూర్ నుండి నిత్యం హుజురాబాద్ పరకాల హనుమకొండ నుండి ప్రయాణికులు వెళ్తూ వస్తూ ఉంటారు కనీసం ప్రయాణికులకు మూత్రశాలలు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సులుభ్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

సులబ్ కాంప్లెక్స్ నిరుపయోగంపై పంచాయతీ కార్యదర్శిని ఫోను చేసి వివరణ కోరగా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

అందుబాటులోకి తీసుకురావాలి :

జనగాని శివకష్ణ గౌడ్ కానిపర్తి



కమలాపూర్ మండల కేంద్రంలో కొన్ని లక్షలు వెచ్చించి నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా మారడంతో ప్రయాణికులు స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

సర్పంచ్, పాలక సభ్యులకు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని టి.సోమారం పరిధి ,లోని గోరుగుట్ట తండా గ్రామ పంచా యతీ కార్యాల యం లో శనివారం టి. సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యం లో గోరు గుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ ను,అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను,సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి రావు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాల మెరుగుదలతోనే ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు

- కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలతోనే ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు అని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కిట్స్ టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటి సెంటర్‌తో పాటు 9 విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం సంశోధిని-23 రెండు రోజుల ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమ్ శోధిని-23 ఛైర్మన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, అతిథి సాంకేతిక వక్త, డిట్టో సెక్యూరిటీ హైదరాబాద్, అజింక్యా లోహకరే జనరేటివ్‌పై చురుకుగా సాంకేతిక వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటిగ్రేషన్ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ లను తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు. సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి సైబర్ భద్రతపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం పలు ఆవిష్కరణల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. వివిధ సాంకేతకపరమైన వర్క్‌షాప్ లు మెజారిటీ పరివర్తనలు భవిష్యత్తులోనీ సుపరిపాలనతో బలంగా ముడిపడి ఉన్నాయని తెలిపారు. వీటితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, మెషిన్ లెర్నింగ్, ఐఓటీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల పై పేపర్ ప్రెజెంటేషన్‌లు చేశారు. ఈ ఆధునిక సాంకేతకత సాయంతో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టలను తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు నైపుణ్యం, దృక్పథం, నాయకత్వ లక్షణాలను, సాఫ్ట్ స్కిల్స్‌పై దషటిసారించాలని తద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఫెస్ట్ కన్వీనర్, డీన్ విద్యార్థి వ్యవహారాల ప్రొఫెసర్ వి.శంకర్ మాట్లాడుతూ మొత్తం 5000 మంది పాల్గొన్నారని, ఇందులో దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి 1500 మంది పాల్గొన్నారని తెలిపారు.

కిట్స్ విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతంగా, నైతికంగా బలంగా తయారు చేయడం, సమాజానికి బాధ్యతగల ఇంజనీర్‌లను తయారు చేయడమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌టిఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, హెడ్ సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్ ఈ, ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఫెస్ట్ కన్వీనర్, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు, హెడ్, ఫిజికల్ సైన్సెస్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఐయస్‌టిఈ కిట్స్ చాప్టర్ ఛైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ హెచ్.రమేష్ బాబు, కో-కోఆర్డినేటర్స్, ఐటిడి, హెడ్ డాక్టర్ టి.సెంథిల్ మురుగన్, డాక్టర్ బి.విజయ్‌కుమార్, డీన్‌లు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్‌టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ కె.మణిజయంత్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి బి.బద్రినారాయణ, 5000పైచిలుకు విద్యార్థులు, పీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు రంగుల సొగసులు

- హెచ్ఎం చొరవతో పాఠశాలకు పెయింటింగ్
- విద్యార్థులచే పెయింటింగ్ చిత్రాలు
- ఆహ్లాదకర వాతావరణంలో తరగతుల బోధన



నవతెలంగాణ-శాయంపేట

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను తలదన్నేలా ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలను ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి తీర్చిదిద్దుకున్నారు. పాఠశాల ప్రాంగణానికి పెయింటింగ్ వేయడంతో రంగుల సొగసులతో ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తోంది. హెచ్ఎం శ్రీలత, తోటి ఉపాధ్యాయుల విద్యార్థుల సహకారంతో పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్ర వాతావరణంలో ఏర్పాటు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనానికి గతంలో భవనం ప్రారంభోత్సవంలో వేసిన రంగులతో కళ విహీనంగా మారింది. గత ఏడాది సెప్టెంబర్ 18న బదిలీపై వచ్చిన హెచ్ఎం శ్రీలత స్వంత ఖర్చులతో రంగులు తెప్పించి పాఠశాల భవనానికి పెయింటింగ్ వేయించారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారితోనే గోడలపై చిత్రాలను వేయించారు. పాఠశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. లివిద్యా వాలంటీర్ నియామకంలి పాఠశాలలో సాంఘిక, గణితం సబ్జెక్టు ఉపాధ్యాయుల నియామకాలు జరగకపోవడంతో హెచ్ఎం శ్రీలత ఎంఈఓ, డిఈఓ దష్టికి తీసుకెళ్లారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు నియామకం లేకపోవడం, పదోతరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి గణిత సబ్జెక్ట్ విద్యా వాలంటీర్ నియామకం చేపట్టి విద్యార్థులకు బోధన అందజేస్తున్నారు. హిందీ సబ్జెక్టు ఉపాధ్యాయురాలు కిరణ్మయి సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ లో ఉండటంతో గుర్తించి ఆమెతో విద్యార్థులకు విద్యా బోధన చేయిస్తున్నారు. పదో తరగతిలో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారితోనే తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పిస్తుండడంతో, పాఠాలు బోధిస్తున్న విద్యార్థులు మరింత నైపుణ్యం సాధిస్తున్నారు. చదువుకుంటున్న విద్యార్థులకు కూడా పాఠాలు అర్థమవుతున్నట్లు తెలుపుతున్నారు. లిపేరెంట్స్ టీచర్స్ సమావేశాలులి ప్రతి నెల మూడో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను, వారి అటెండెన్సు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. చదువులో వెనుకబడిన పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచనలు ఇస్తున్నారు. పాఠశాలను తల్లిదండ్రులు వారానికి ఒకసారి సందర్శించి మధ్యాహ్న భోజనం సరిగా ఉందా, లేదా అని పరిశీలించాలని, పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హెచ్ఎం శ్రీలత తెలియజేస్తున్నారు. పి ఈ టి కరిత క్రీడాకారులను గుర్తించి వారికి సరియైన శిక్షణను ఇవ్వడంతో రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎంపిక అవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా, విధులకు హాజరవుతున్నామా లేదా అనే కోణంలో కాకుండా, తీసుకుంటున్న వేతనానికి సరియైన న్యాయం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందజేసేలా కషి చేస్తూ, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను మార్చివేసిన హెచ్ఎం శ్రీలతను స్థానిక ప్రజా ప్రతినిధులు, తోటి ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీఎన్జీవో నూతన సంవత్సరం 2024 డైరీని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బూరుగు రవి ఆధ్వర్యంలో కలెక్టర్ భవిష్ మిశ్రా డైరీ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, సెంట్రల్ యూనియన్ సభ్యులు షఫీ, ఠాగూర్, జ్ఞానేశ్వర్ సింగ్, కోశాధికారి అన్వర్జబీర్ , వైస్ ప్రెసిడెంట్ సాగర్, గౌసుద్దీన్, శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ఆఫీస్ సెక్రటరీ భార్గవ్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీదేవి, ఈసీ మెంబర్ సుజాత, శ్రీకాంత్, భూపాలపల్లి సిటీ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి విజయబాబు, కాళేశ్వరం యూనిట్ సెక్రటరీ అరుణ్ కుమార్, ట్రెజరర్ రఘు, చిట్యాల యూనిట్ సెక్రటరీ ఎం. రమణ కుమార్, కిరణ్ కుమార్, సతీష్, మహేందర్ రెడ్డి, శివకష్ణ, అచ్యుత,చందర్ పాల్గొన్నారు.

కోటగుళ్లను సందర్శించిన నెదర్‌లాండ్ దేశస్తులు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం నెదర్ లాండ్ దేశస్తులు సందర్శించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్న క్రమంలో వరంగల్ వేయి స్తంభాల దేవాలయం రామప్ప, లక్నవరం ప్రాంతాల సందర్శన అనంతరం కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. నెదర్ లాండ్ కు చెందిన లెదర్ వాక్, నితిన లు ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : మంత్రి సీతక్క

ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ
వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు
ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన కార్యాచరణ రూపొందించాలి
రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ

నవతెలంగాణ-భూపాలపల్లి

పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రాబోయే వేసవికాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణ పై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారారివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండలస్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు.

ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, లిప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటు న్నా మని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.



రాబోయే వేసవి కాలం దష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరా పై దష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు.

గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నేటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారుచేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉ పాధిహామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో చర్య విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానం పై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల్ పల్లిలో త్రాగునీటి లీకేజీలపై సర్వే నిర్వహించి వాటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టామని కలెక్టర్ అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు గురి కాకుండా అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రణాళికాబద్ధంగా చేపడతామని, గ్రామాలలో త్రాగునీటి సరఫరా కాని వార్డులను గుర్తించి, అక్కడికి సైతం నీటి సరఫరా అయ్యే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారికి నూతన పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రత్యేక పారిశుధ్య డ్రైవింగ్ విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం , జడ్పీ సీఈఓ విజయ లక్ష్మి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ 'నులి పురుగుల నిర్మూలన'ను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 12 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలనిఆదేశించారు. జిల్లాలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు ద్వారా మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 19 నాడు మాప్ ఆప్ రోజు ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫెక్టులు ఏమి ఉండవువని ప్రజల్లో , తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం , డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.డబ్ల్యూ.ఓ, నాగేశ్వర రావు ,మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ , ప్రోగ్రామ్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి నిర్ణయాలకు సహకార సంఘాలు ఎంతో కీలకం

నవతెలంగాణ-రేగొండ

రైతులందరూ అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలకు సాగు విధానాలకు సమిష్టి నిర్ణయాలకు సహకార సంఘాలు ఎంతో కీలకమని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈవో పెద్దపల్లి రాంమ్మూర్తి అన్నారు .శనివారం రోజున రేగొండ ప్రజ్వల్ క్షేత్ర కార్యాలయం నవచైతన్య సహకార సంఘం అధ్యక్షులు లేంకల రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి రాంమ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ... రైతులు వివిధ పంటల సాగుకు వివిధ సాంకేతిక పరిజ్ఞానం, సమిష్టి నిర్ణయాల కోసం సహకార సంఘం ఎంతో కీలకమని తెలిపార.ఈ సహకార సంఘంలు ఆర్థికంగా బలోపేతం కావడం కొరకై ,మధ్య దళారి వ్యవస్థను రూపుమాపడే కొరకై, సహకారసంఘం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.. ఈ సహకార సంఘం మండలంలోని 2010 సంవత్సరంలో వివిధ గ్రామాల రైతులను సంఘటితం చేసి నవ చైతన్య సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సొసైటీ కార్యక్రమాలు రైతులకు ఎంతో గాను సహాయ సహకారాలు అందిస్తూ, నూతన వ్యవసాయ విధానాలను అమలుపరచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ హెచ్ఎం ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి, ప్రజ్వల్ రేగొండ పీయూ మేనేజర్ బత్తిని శ్రీనివాస్ అసోసియేట్ మేనేజర్ అక్కల రమేష్ క్షేత్రసిబ్బంది మరియు నవచైతన్య సహకార సంఘం ఉపాధ్యక్షులు కూతురు ఆదిరెడ్డి ,గూటం లింగారెడ్డి, మోటం మొగిలి, కాడబోయిన రాజు, రాజేందర్, శ్రీనివాస్ ,రమేష్. తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే బాధ్యత తీసుకోవాలని పి ఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల జంగేడు లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు ఫారం 18ను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని రాబోయే శాసనమండలి ఎన్నికలలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలకు మార్గం సుగమనం చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో రాజ్యాంగం ఓటు అనే ఆయుధం ద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవచ్చని సమస్య తీవ్రతను వ్యక్తపరచడానికి బ్యాలెట్ విధానమే సరైనదని ఆ ప్రక్రియలో సమాజానికి ఉపాధ్యాయులు దిక్సూచిగా ఉండి 2020 నవంబర్ వరకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు, పెన్షనర్లువారందరూ ఈనెల 6వ తేదీలోగా తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యేలాగా చైతన్య పరిచాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాసోషల్ ఫోరం బాధ్యులు పోతర్ల సతీష్, గుగులోత్ రాంధన్, కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జయ వసంత లక్ష్మి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీకటి బతుకులలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కంటి సమస్యలతో బాధపడే వారిని కంటి ఆపరేషన్ల కొరకు సుమారు100 మందిని సొంత ఖర్చులతో ప్రత్యేక రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసి కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి శనివారంఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినమహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ అలాగే ఇంకో 100 మందికి త్వరలోనే చేయిస్తానని ఆయన తెలిపారు అలాగే ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉంటుందని అలాగే నాకు పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం అని నేను చనిపోయే అంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని అయన అన్నారు ఇంకా ఎవరైనా కంటి సమస్యలతో బాధపడేవారు ఉంటే మా ఫౌండేషన్ ని ఆశ్రయించామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ డివిజన్ ఇంచార్జ్ చెన్నూరు వెంకటయ్య గారు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, బల్ల సంతోష్,మహేష్, ఆఫ్రోజ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

బొగ్గు పెన్షనర్ల డిమాండ్లను పరిశీలిస్తున్న కేంద్రం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

బొగ్గు పెన్షనర్ల డిమాండ్లను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిశీలనలోకి తీసుకొని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ తో చర్చలు జరిపినట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏఐసీపీఏ అత్యవసర సమావేశం జరిగింది. ఫిబ్రవరి 12న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన గురించి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు చర్చించారని , బొగ్గు పింఛనుదారుల పెన్షన్ పెంపుదల పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అందుకే ఫిబ్రవరి 12న నిర్వహించనున్న నిరసనను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ప్రకటించినట్లు సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గత మూడు నాలుగేళ్లుగా బొగ్గు విశ్రాంత ఉద్యోగులు చేస్తున్న కృషికి ఫలితం దక్కిందని, ఈ సమావేశంలో బొగ్గు పెన్షనర్ దారుల పెన్షన్ పంపుకు ప్రభుత్వ కార్యదర్శి హామీ ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వం కోల్ పెన్షనర్ల డిమాండ్స్ అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నందుకు హర్షం వ్యక్తం చేశారు..ఇందుకు కృషి చేసిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పికె సింగ్ రాథోడ్, బికె. శ్రీవాస్తవ, ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ సీనియర్ జాతీయ నాయకులందరికి కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్, ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు బి.కె శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారని, మార్చి మొదటి వారంలో బిలాస్‌పూర్‌లో నిర్వహించనున్న సదస్సుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్లను కూడా ఆహ్వానిం చనున్నట్టు ఆయన వివరించారు. రానున్న కాలంలో మా డిమాండ్లను ఆమోదించకుంటే మళ్లీనిరసన దీక్షకు దిగుతామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపీపీ పున్నం లక్ష్మి రవి వారు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు హాజరు కానునట్లు, మండలంలోని పలు అభివద్ధి పనులపై సమగ్రంగా చర్చించినట్లు ఆయన తెలిపారు.అలాగే సర్పంచుల పదవీకాలం ముగించడంతో అన్ని గ్రామాల సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. కావున వివిధ గ్రా మాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయాలి

మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 16న అఖిలభారత స్థాయిలో జరిగే కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ బందును విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధమైన మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ అధ్యక్షుడు ఆకుదారి రమేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో ఎం రామ్ కుమార్ కు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కూడా సమ్మెలో భాగస్వాములు కావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్(1) అనుసరించి ఈ సమ్మె నోటీసు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులందరూ పాల్గొంటున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని,కార్మికుల్ని బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాల న్నారు. అవసరమైన గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని. ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వాలని, అక్రమ తొలగింపులుఅరికట్టాలి. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని, ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు స్వర్ణలత, బక్కమ్మ, సంపూర్ణ,లావణ్య, లక్ష్మీ, రజిత, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ కొరకు జాడి రాజయ్య దరఖాస్తు

నవతెలంగాణ-మహాముత్తారం

పెద్దపల్లి ఎంపీ టికెట్ కోరుతూ జాడి రాజయ్య దరఖాస్తు చేశారు.శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు పెద్ద పల్లి పార్లమెంటు ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాడి రాజయ్య నేత టీపీసీసీ గాంధీభవన్లో దరఖాస్తు చేశారు. పెద్దపల్లి ఎంపీ టిక్కెట్టు కోసం 25000 రూపాయలు డిపాజిట్ చేశారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యుడు హనుమంతరావు ని, మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాడిచెర్లలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒక్కరు మృతి - మరొకరి పరిస్థితి విషమం
మృత దేహంతో మైన్ వద్ద బైటాయింపు



నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఎర్రగుంట వద్ద ఘోరమైన రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం మల్లారం గ్రామం నుంచి వస్తున్న ఏఎమ్మార్ కంపెనీ వాటర్ ట్యాంకర్ కు తాడిచెర్ల నుంచి ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అనిపెద్ది సాయి (18) అక్కడికక్కడే మతి చెందగా,తీవ్రంగా గాయపడి విషమంతో ఉన్న జంగ మదుకర్ (20)ను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గురైన యువకులు ఇద్దరు పెద్దతూండ్ల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఏఎమ్మార్ కంపెనీ ఆదుకోవాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తోపాటు మతుని కుటుంబ సభ్యులు, పెద్దతూండ్ల గ్రామస్తులు కాపురం ఓసిపిలో ఆందోళన, నిరసన,చేపట్టారు.కంపెనీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి,సిఐ రంజిత్ రావు,ఎస్ఐ నరేశ్ భారీ బందోబస్తు చేపట్టారు.

5న మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల పరిషత్ నూతన కార్యాలయ భవణంను ఫిబ్రవరి 5 సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఐ.టి. పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని ఎంపీపీ బి. రాణీబాయి రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కన్నారు. ఆదివారం నిర్వహించాల్సిన ప్రారంభోత్సవ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల సోమవారం కు వాయిదా పడిందని, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ బి. రాణీ బాయి రామారావు ఒక ప్రకటనలో పేర్కన్నారు.

కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

ప్రతి ఒక్కరూ కుష్టి వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ బాలకష్ణ అన్నారు. శనివారం మండలంలోని నవాబుపేట గ్రామంలోని ప్రపంచ కుష్టు వ్యాధి నివారణపై ఒడితల మెడికల్ ఆఫీసర్ నవత ఆదేశాల మేరకు ఏఎన్ఎం సుమలత ,ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఆవరణలో ప్రజలకు సంపూర్ణ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకష్ణ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంపై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా లేదా అని గమనించాలన్నారు.స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయలత, పంచాయతీ కార్యదర్శి సుచరత, ఆశా వర్కర్లు కమల సరోజన, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు, తీగల బాలకష్ణ, పర్లపల్లి సమ్మయ్య,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు చర్యలు తీసుకోవాలి

న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాం రెడ్డి అన్నారు. ఆరోగ్యకరమైన మంచి అలవాట్లు ఆరోగ్యం పట్ల అవగాహన అనేది కాన్సర్ బారి నుండి కాపాడుతుందని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాన్సర్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ అధ్యక్షత వహించగా జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వ్యాధుల పట్ల, కాన్సర్ పట్ల అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు రోజువారీ జీవితంలో ఎటువంటి వ్యసనాలకు, దురలవాట్లకు అలవాటు పడకుండా తమయొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, మనిషి శరీరంలో ఏ భాగం లోనైనా కాన్సర్ వ్యాపించే అవకాశం ఉంటుందని, ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యం అందుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో న్యాయ సహాయాన్ని అందించడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జియాన్ డాక్టర్ శ్రీదేవి, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పగడాల ఆనందరావు , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్ , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేష్ , న్యాయవాది సురేందర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వొనపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పలిమేల



కేంద్ర బీజేపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలని కలిసి శ్రామికుల్లో ప్రచారం చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె ? గ్రామీణ భారత్ బందు నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిల భారతదేశంలో సంయుక్త కిషోర్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి. తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంధును జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిఎంపిఎస్ ఐద్వా ఇచ్చిన పిలుపులో భాగంగా మహా పలిమెల మండల కేంద్రంలోని గ్రామీణ భారత్ బంద్‌కు సంబంధించిన కరపత్రాలు సూదుల శంకర్,సీఐటీయూ నాయకులు పడాల రమేష్‌చౌదరి, సురేష్‌చౌదరి, కృష్ణచౌదరి, రమేష్, గుండ్లపల్లి వెంకటేష్,పెద్దింటి మల్లయ్య, హమాలీలు తదితరులు ఆవిష్కరించారు.

5వ డివిజన్లో నాయిని సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పశ్చిమ నియోజకవర్గం 5 వ డివిజన్ సుందరయ్య నగర్ నుండి కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శిరబోయిన సారంగపాణి, శ్రియబోయిన కోమల, గోపాల్ రావు, హేమలత తదితరులు ఉన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలకు విసుగు చెంది సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి గా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కొ-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, స్థానిక నాయకులు ఓబీసీ డిపార్ట్మెంట్ పశ్చిమ వైస్ ఛైర్మన్ శిరబోయిన సతీశ్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలు పాటించాలి

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని రామ్ నగర్ పిఎస్ ప్రైమరీ స్కూల్ ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో మానవత విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వచ్ఛంద సామాజిక సేవ కార్యకర్త ఉత్తమ అవార్డు గ్రహీత బంకా మాణిక్యరావు హాజరై మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను గురువులను ఎల్లవేళలా పూజించి గౌరవించాలి అన్నారు. తల్లిదండ్రులు చూపే మార్గంలో పయనించాలని చిన్ననాటి నుండే మానవత విలువలు పాటించాలని వాటి ద్వారానే పై స్థాయికి ఎదుగుతారని అన్నారు. పాటలు, నాటకాలు పిల్లలతో ప్రదర్శించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని వారికి సహాయం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, టీచర్ శారద పాల్గొన్నారు.

సర్వేకు వెళ్లిన వ్యక్తిపై దాడి

నవతెలంగాణ-మట్టెవాడ



తన తాత ముత్తాతల తరాల నుండి వస్తున్న సొంత భూమిలో సర్వే కోసం వెళ్లిన భూయజమానిని పక్క వారు అధికారుల ముందు దాడి చేయడంతో తల్లి కొడుకులు గాయపడి ఎంజీఎంలో చికిత్స పొందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తనకు జరిగిన అన్యాయాన్ని బాధితుడు ఎంజీఎం ఆసుపత్రిలో విలేకరుల ముందు తన గోడు వెళ్ళబోసుకున్నాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన వేల్పుల రాజు తన ముత్తాతలకు సంబంధించిన సర్వేనెంబర్ 798లో 5 ఎకరల 26 గుంటల భూమి ఉండగా దానికి సంబంధించిన హద్దులు కోసం రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకోగా శనివారం దామెర మండలం తహసిల్దార్ ఆదేశాల మేరకు సర్వేయర్, ఆర్ఐ, లు తన భూమి వద్దకు సర్వే కోసం రమ్మనడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లానని అయితే అప్పటికే తమ భూమి పక్కన ఉన్న పోలేపాక నాగార్జున తన భూమిని సర్వే చేయకుండా అడ్డు తగిలి అధికారులను అడ్డుకోవడమే కాకుండా తనను తన తల్లిని ఇష్టం వచ్చినట్లు, తిట్టుతో మంది మార్బలంతో తనపై దాడి చేశారని వాపోయాడు. ఈ దాడిలో తన భుజానికి గాయం అయ్యిందని తన తల్లికి చేతికి గాయం అయ్యిందని ఎంజీఎం లో గాయానికి చికిత్స అందించుకున్నానని మీడియా ముఖ్యంగా తన ఆవేదనను వెళ్లగక్కాడు. తాను ఎవరి భూమిని అడగడం లేదని తనకు చెందాల్సిన భూమి యొక్క హద్దులు, సర్వే ద్వారా తెలియజేయాలని ఎమ్మార్వో ను కోరారు. తనపై తమ కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేసి మానసికంగా వేధిస్తున్నారని, తనకు చెందిన భూమి సర్వే చేయించి హద్దులు పాతి పోలేపాక నాగ అర్జున్ తన జోలికి రాకుండా జిల్లా కలెక్టర్, ను మంత్రి కొండ సురేఖ ను, సీతక్కను, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ,మీడియా ముఖంగా అభ్యర్థించాడు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-వరంగల్

జీపీఎస్ లక్ష్మీపురం పాఠశాలలో శనివా రం టీఎస్‌యూటీఫ్ మండల మహాసభ, నూ తన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలు వేరు సుజన్‌ప్రసాదరావు వ్యవహరిం చారు. సుజన్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్ప టికైనా ఉపాధ్యాయుల ఉద్యోగులకు రావల సిన డీపలను ప్రకటించాలని, నిలిచిపోయిన ఉపా ధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని,317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వా న్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య, వైద్యానికి బడ్జెట్ కల్పించలేదని కార్పొరేట్ వ్యవస్థకు ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు గత కొన్ని ఏళ్ల గా స్లాబ్ మారుస్తామని చెప్పి కూడా ఇప్పటి వరకు మార్చలేదన్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా దుద్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కె కుమార స్వామి, మహిళా ఉపాధ్యక్షురాలుగా శాంత, కోశా ధికారిగా పొన్నం రవి, మండల కార్యద ర్శిలుగా విజయ్,వంశీ కష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఎన్నికల అధికారి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఆడపిల్లల రక్షణతోనే సమాజ వికాసం

జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ కళ్యాణి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆడపిల్లల రక్షణతోనే సమాజ వికాసం సాధ్య మని జిల్లా మిషన్ కోఆర్డి నేటర్ కళ్యాణి అన్నారు. గ్రే టర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి ప్రైమరి స్కూల్ అంగన్‌వాడీ 5వ సెంట ర్‌లో శనివారం మహిళలు, పిల్లలు, దివ్యంగులు, వయోవద్దుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధి కారి ఆదేశాల మేరకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం హన్మకొండ వారు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో పైన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలకు మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి వివరించారు. ఆడపిల్లలు అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య వస్తే టీచర్స్‌కి చెప్పాలన్నారు. విద్యార్థులు మంచి నడవడిక కలిగి వుండి ఉన్నత శిఖరాలు అధి రోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యా యులు సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వర్ణలత, రేవతి, అంగన్‌వాడీ టీచర్లు రజనీ, విమల, భాగ్య అనిత, ఏఎన్ఎంలు, విద్యార్థులు, గర్భి ణులు, బాలింతలు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు వ్యవసాయ రంగం దారాదత్తం



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ లకు ధారాదత్తం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. శనివారం పట్టణంలోని రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం ఎదుట కేంద్ర ప్రభుత్వ 2024- 25 బడ్జెట్‌పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించిందనీ రూ.1,17,528.79 కోట్లు మాత్రమేనన్నారు. వ్యవసాయరంగాభివద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. పియం కిసాన్ నిధి కింద 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6,000ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారు. దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ చేస్తున్నారన్నారు. సన్న, చిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేశారన్నారు. ఫసల్‌భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారన్నారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్ బీమా క్లైంలువస్తున్నాయని తెలిపారు .నష్టంలో 25 శాతానికి మించడం లేదనీ, ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు ఆర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్‌భీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటకు వచ్చాయన్నారు. దేశవ్యాప్తంగా 1361 మండీ (మార్కెట్‌లలో) 3 లక్షల కోట్ల వ్యాపారం కొనసాగుతున్నట్లు మొత్తం దేశంలో వ్యవసాయోత్పత్తుల మార్కెట్ 18 లక్షల కోట్లకు చేరిందన్నారు. కనీస మద్దతు ధరలు రైతులకు కల్పిస్తుందనీ , బడ్జెట్‌లో ఇది ముమ్మాటికి రైతులను భ్రమలకు గురిచేసే ప్రకటన మాత్రమేనని విమర్శించారు. 18 లక్షల కోట్ల వ్యాపారంలో కనీస మద్దతు ధర లభించక రైతులు ఏటా 4 లక్షల కోట్లకు నష్టపోతున్నట్లు ఆర్థిక వేత్తలు తెలిపారనీ, నానో యూరియా ద్వారా ఎరువుల బ్లాక్ మార్కెట్ ఆగిపోయిందని, నానో డిఏపిని తెస్తామని బడ్జెట్‌లో చెప్పారన్నారు. ఇప్పటికీ దేశానికి అవసరమైన ఎరువులలో 60 శాతం ఎరువులతోపాటు 100 శాతం పొటాష్‌ను ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకుంటున్నారన్నారు.

డాలర్ విలువతో పోటీ పడి రూపాయి విలువ తగ్గడంతో ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయనీ ఒకవైపున ఎరువుల ధరలు పెరిగిపోతుండగా 2022-23లో రూ.2,54,841 కోట్లు సబ్సిడీ ఇవ్వగా, 2024-25 బడ్జెట్‌లో రూ.1,68,130 కోట్లకు తగ్గించారని రూ.లక్ష కోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని కేంద్రం చెప్పడం హాశ్యాస్పదమని విమర్శించారు. రూ. 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత ఆహార పథకాన్ని అమలు చేసి ప్రభుత్వం ఆహార ధాన్యాల ఉత్పత్తిని విస్తతంగా పెంచాలి. కానీ, ఆహార సబ్సిడీల కొరత, ఉపాధిహామి పథకం కోతతో పాటు వ్యవసాయ ఎగుమతి - దిగుమతుల వ్యాపారాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ఉపకరణాల ధరలు పెరిగి వ్యవసాయోత్పత్తుల ధరల తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశించినట్లు 18 శాతం పంట రుణాలు, 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదనీ బడ్జెట్‌లో మార్కెట్ జోక్యం పథకం కింద కేటాయింపులే లేకుండా పోయాయన్నారు. దేశంలో ఆత్మహత్యల నివారణకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చూపలేదన్నారు.

దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ, వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు చేయడాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమార స్వామి, అక్కపెల్లి సుధాకర్, గొర్రె సంజీవరెడ్డి, గట్ల నర్సింహ్మా రాములు తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తి జీపీ కార్యదర్శిగా పరకాల హేమలత బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని పెంబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పరకాల హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో తిరిగి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన హేమలతను పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి అభినందించారు. హేమలత మొట్టమొదటి సారిగా ఉద్యోగంలో చేరినప్పుడు పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా 2014 జూలై 18వ తేదీన బాధ్యతలు స్వీకరించి 2021 ఏప్రిల్ 20వ తేదీ వరకు పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా కొనసాగారు. ఆ తరువాత 2021 ఏప్రిల్ 21న నాగారం పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లి అక్కడే కొనసాగారు. ప్రస్తుతం 2024 ఫిబ్రవరి 1వ తేదీ రోజున తిరిగి పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. శనివారం హేమలత పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా తిరిగి బాధ్యతలు స్వీకరించడంపై పంచాయతీ సిబ్బంది, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్‌లు హర్షం వ్యక్తం చేశారు. పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని హేమలత తెలిపారు. ప్రస్తుతం పెంబర్తి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన గరిగె ప్రశాంతి నాగారం పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొయ్యడ దీపిక-సందీప్, మాజీ సర్పంచ్ జోరుక పూల, మాజీ ఉపసర్పంచ్ ఉట్కూరి సునిల్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు తాళ్లపెల్లి సుజాత-అశోక్, బలగాని రవీందర్, ఏడెల్లి వెంకటరెడ్డి, కారోబార్ చాతల్ల సదానందం, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- **ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు**



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శనివారం హనుమకొండ రామ్ నగర్ సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వరరావు అధ్యక్షత వహించగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ లాంబ, నేషనల్ సెక్రటరీ సుదీప్ దత్త మాట్లాడుతూ బిజెపి సర్కార్ తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్ 2022 వలన ఉద్యోగులకు ప్రమాదం రాబోతుందని 2024 సంవత్సరంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ బిజెపి అధికారంలోకి వచ్చి విద్యుత్ సంస్థలతో పాటు ప్రభుత్వరంగ సంస్థ ల అన్నింటిని ప్రైవేటీకరణ చేసి ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేయాలనేదే నరేంద్ర మోడీఆలోచన అన్నారు. పార్లమెంట్లో విద్యుత్ సవరణ బిల్లు పాస్ కాకపోయినా దొడ్డి దారిన ప్రైవేటీకరణ విధానాలను అమలుకు కషి చేస్తుందని, స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులపై భారాల మోపే ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థలన్నీ నష్టాల్లో ఉండడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం అన్నారు.

సబ్సిడీలు, క్రాస్ సబ్సిడీల ద్వారా ఇస్తున్న లక్షల మిలియన్ యూనిట్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రియంబర్స్ చేయకుండా విద్యుత్ సంస్థలపై భారాలు మోపుతున్నాయి అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే తప్పులకు ఉద్యోగులను బాధ్యులను చేస్తున్నాయన్నారు. 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మళ్ళీ గెలిచి మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా వేడుపడేది విద్యుత్ రంగంపైనే అని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, ఇంజనీర్లు సంవత్సరాల తరబడి త్యాగాలు చేసి సంపాదించిన లక్షల కోట్ల ఆస్తులను గద్దల్ల తన్నుకపోవడానికి అంబానీ అధానీలు ఎదురుచూస్తున్నారు అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 సెలెక్ట్ కమిటీ ముందున్న అది ప్రైవేటీకరణ వైపు స్పీడుగా ప్రయాణం చేస్తూనే ఉంది అని కేంద్ర మోడీ సర్కారే దానికి ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. జమ్మూ కాశ్మీర్, చండీగర్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, పుదుచ్చేరి, మహారాష్ట్రలలో, విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తే ఉద్యోగులు ఇంజనీర్లు, కార్మికులు ,ఐక్యంగా పోరాడి అడ్డుకున్నారన్నారు. కరోనా కష్టకాలంలో రైతు వ్యతిరేక చట్టాలను మోడీ సర్కార్ తీసుకొచ్చింది ఆ చట్టం అమల్లోకి వస్తే రైతుల చేతుల్లో ఉన్న భూములు అన్ని కార్పొరేట్ చేతిలోకి పోతాయి అని గ్రహించిన రైతు సంఘాలు సంవత్సరం పాటు ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన చరిత్రను మనందరం చూశాం అన్నారు.కేవలం రైతులు వ్యవసాయ చట్టాల కోసమే కాకుండా విద్యుత్ సవరణ బిల్లు కూడా రద్దు చేయాలని వీరోచితమైన పోరాటాలు చేసి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేలా చేశారన్నారు.ఈ పోరాటంలో సుమారు 750 మంది రైతులు అమరులయ్యారన్నారు.ఎముకలు కొరికే చలిని కుంభవష్టి వర్షాలను లెక్కచేయకుండా చేసిన పోరాటాలు ఫలితంగానే వ్యవసాయ చట్టాలను మోడీ సర్కార్ వెనక్కు తీసుకోవలసి వచ్చింది అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి అంటే ప్రైవేటీకరణ చేసే పద్ధతే రాకుండా ఉండాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించడం తప్ప మరో మార్గం లేదన్నారు.విద్యుత్ సంస్థలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని మద్దతిచ్చే పార్టీలను గెలిపించుకోవాలన్నారు.దేశంలోని 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగుల భవిష్యత్తు ,విద్యుత్ సంస్థల భవిష్యత్తు ఈ వచ్చే 2024 పార్లమెంట్ ఎలక్షన్స్ పైనే ఆధారపడి ఉందని, మతాలు, కులాలు చెప్పి ఉద్యోగుల మధ్య విష బీజాలు నాటి ఐక్యతను దెబ్బకొట్టే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం ఉందని వారి మాయలో పడకుండా జాగ్రత్త వహించాలని విద్యుత్ ఉద్యోగులందరికీ విజ్ఞప్తి చేసినారు.

విద్యుత్ సంస్థలతో పాటు ఇంకా ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు ఈ దేశ భవిష్యత్తును అంబానీ అదానిలాంటి క్యాపిటల్ ఈస్ట్ చేతిలో పెడుతుందని దేశభక్తులుగా మనందరం ఆలోచించే సమయం ఆసన్నమైందని అందుకే సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుల్లో మనందరం భాగస్వాములు అయి ఫిబ్రవరి 16న పెద్ద ఎత్తున జరిగే దేశవ్యాప్త సమ్మెలు సడక్ బంద్ రైల్ రోకో లాంటి కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రాజన్, నాయకులు జయప్రకాష్, సెక్రెటరీ సునీల్ శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకట రాజు, వరంగల్ కంపెనీ అధ్యక్షులు జి. ఆంజనేయులు, కార్యదర్శి ఎం ప్రసాద్, కంపినీ నాయకులు కొలగాని రమేష్ ,గంటా శీను శర్మ, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్య తిరేక విధానాలకు వ్యతిరేకంగా 16న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనం తగిరి రవి కోరారు. భవన నిర్మాణం తాపీ వర్కర్స్ సంఘం ఎన్నికలలో అ త్యధిక మెజారిటీతో అధ్యక్షునిగా గెలిచారు. రుద్రారపు పైడయ్య నర్సంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం కార్య నిర్వ హణ కమిటీని ఎన్నికల కమిటీ సభ్యులు సామల స్వామి లక్క నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కార్య నిర్వహణ కమిటీని ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా లక్క నరేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనంతగిరి రవి, ఉపా ధ్యక్షులుగా ఓదెల చంద్రయ్య దేవాన్ల రాంబాబు కానుగంటి రాజన్న ప్రధాన కా ర్యదర్శిగా గోనెల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులుగా అడుప వేణుగోపాల్ నెలకం టి కుమారస్వామి పులిచేరిగోపి కోశాధికారిగా కందికొండ రాజులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సం ఘం నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనటువంటి అనంతగిరి రవి మాట్లాడుతూ 1996 నిర్మాణం రంగా కార్మికుల కేం ద్ర సంక్షేమ చట్టాన్ని రక్షించుకునేందుకు ఈనెల 16న జరిగే సార్వ త్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులంతా కేంద్రం ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. రా ష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణ రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 60 ఏళ్ల దాటిన కార్మికులందరికీ రూ.10వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు పనిముట్ల కోసం బ్యాంకు రుణాలు పిల్లల చదువులకు స్కాలర్షిప్ల హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో కార్మికుల మంతా కలిసి పెద్ద ఎత్తున పోరాటా లు చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మి క సంఘం రాష్ట్ర నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పా లకుర్తి మధు, యాకయ్య వీరెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ జిల్లా సమావేశం

నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ విస్తత సమావేశం ఆదివారం 4న టీఎస్ యుటిఎఫ్ భవన్ దీన్ దయాల్ నగర్ హనుమకొండలో జరుగనున్నాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే సోమశేఖర్, ఎస్.మల్లారెడ్డి, కే రంజిత్ కుమార్, జిల్లా నాయకులు హాజరవుతున్నారు. ఈ సమావేశంలో విద్యారంగా అంశాల పై చర్చ చేసి ప్రభుత్వానికి సమస్య ల పరిష్కారానికై ప్రతిపాదనలు చేయనున్నామని కావున ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని దిగ్విజయంచేయవలసిందిగా జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ప్రతిభ గుర్తించటానికి సోషల్ టాలెంట్ టెస్ట్

- **సోషల్ పోరం జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్**



నవతెలంగాణ-వర్ధన్నపేట

సోషల్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో ఒక నూతన చైతన్యం తేవడమే కాకుండా సబ్జెక్టుపై అభిరుచి ,పబ్లిక్ పరీక్షల్లో మంచి స్కోరు సాధించే విధంగా దోహదపడుతుందని వరంగల్ జిల్లా సోషల్ పోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా వరంగల్ జిల్లా సోషల్ ఫోరం జిల్లా స్థాయి ప్రతిభ పాట వ పోటీలు శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శంభుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు జిల్లా సోషల్ ఫోరమ్ అధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి పేర్కొన్నారు . జిల్లా వ్యాప్తంగా ఈ పోటీలలో ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాంఘిక శాస్త్రంలో వంద మార్కుల గాను ఈ పోటీని నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు సబ్జెక్టు పరంగా పరిపూర్ణంగా సిద్ధం చేయడమే కాకుండా మంచి జిపిఎ సాధించడానికి ఈ టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిఇబి సెక్రెటరీ కష్ణమూర్తి , జిసిడిఓ ఫ్లోరెన్స్ , జిహెచ్ఎస్. శంభునిపేట ప్రధానోపాధ్యాయులు శారద భాయి మాట్లాడుతూ ఈ పోటీలలో ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ విజేతగా మహమ్మద్ రియాజ్ టి.ఎం.ఆర్.ఎస్ వర్ధన్నపేట ,ద్వితీయ విజేతగా భావన కతి. జిహెచ్ఎస్ కష్ణ కాలనీ ,మూడవ విజేతగా ఏ.సజన్ కుమార్ లు,తెలుగు మీడియం విభాగంలో మొదటి విజేతగా ఆర్.సంజన కేజీబీవీ నల్లబెల్లి , ద్వితీయ విజేతగా ఆఫ్రిన్ జెడ్పీహెచ్ఎస్ శంభునిపేట, తతీయ విజేతగా వి.రామకష్ణ, జెడ్పీహెచ్ఎస్ కొలనుపల్లి , ప్రైవేట్ స్కూళ్ల విభాగంలో మొదటి విజేతగా ఫాతిమా , విస్డమ్ స్కూల్, ద్వితీయ విజేతగా జోహార్ మెహరీన్ తతీయ విజేతగా చెరుకు నందిత, వందన స్కూల్‌లు నిలిచారు. ఈ విజేతలు అందరూ ఫిబ్రవరి 10 న జరిగే రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభపాటవ పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరమ్ గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ గఫర్ , ఆడేపు రవీందర్, మంగ రాజన్న, విశ్వనాథం, ఉపాధ్యక్షులు బిక్షపతి, సంపత్, శ్రీనివాస్, కోశాధికారి ఆమంచ రవికుమార్, ముఖ్య కార్యదర్శులు గుడివాడ అశోక్, హరిలాల్ రాజేందర్, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులు సునీత, వినోద, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే ధ్యేయం

నవతెలంగాణ-కమలాపూర్

నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శనివారం అన్నారు. మండలంలోని శంభునిపల్లి, గూడూరు, నేరెళ్ల, అంబాల, మదన్నపేట, కానిపర్తి, శనిగరం గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వొడితల ప్రణవ్ దష్టికి తీసుకువెళ్లగా బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దష్టికి తీసుకెళ్లి ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి ఆయా గ్రామాల రైతులకు సాగునీరు అందేలా కషి చేశారు. సాగు నీరు అందించేందుకు కషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజక ఇంచార్జి వొడితల ప్రణవ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు అయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ అక్కడికక్కడే శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సూర్యపేట తండా కు చెందిన ధరావత్ లక్ష్మణ్ (40) ఆటో నడుపు కుటుంబాన్ని పోషిస్తున్నారు. తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో ఇంటికి వెళ్తుండగా గ్రామ శివారులో అదుపుతప్పి బోల్తాపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే ఆటోడ్రైవర్ ప్రమాదంలో మృతి చెందడంతో అటు భార్య పిల్లలను, స్థానికులను కలచి వేసింది.

ఘనంగా అభ్యాస స్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలోని శంభునిపేట అభ్యాస స్కూల్ పదవ వార్షికోత్సవం స్థానిక జీఎం గార్డెన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు చేసిన పలు శాస్త్రీయ, జానపద, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా దేశ స్వతంత్ర నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. సామాజిక సేవ, మానవత్వం, మూగజీవాలు, ప్రకృతి పై చేసిన నాటికలు దీక్షకులను ఆలోచింపజేశాయి. తెలంగాణ రాష్ట్ర పర్యావరణ దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి తన సందేశాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మీర్జా నజీర్ బేగ్, కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.